

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

మైనార్టీ విద్యార్థులకు ఉచిత డీఎస్సీ శిక్షణ 4

ఎంప్యానల్ సంస్థల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్

గోదావరి, గండికోట అభివృద్ధికి రూ.113 కోట్లు 6

కేంద్ర పథకం సాస్కి కింద నిధుల విడుదల

పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్

## సభ్యత్వాల సునామీ.. ఓ చరిత్ర

- అతి తక్కువ టైంలో 52.45 లక్షల సభ్యత్వాలు
- మంత్రి లోకేష్‌కు సీఎం చంద్రబాబు ప్రత్యేక అభినందన
- తొలి 10 స్థానాల్లో నిలిచిన ఎమ్మెల్యేలు, నేతలకు ప్రశంసలు
- శాశ్వత సభ్యత్వ డబ్బుతో కార్యకర్తల కుటుంబాలకు సాయం
- పొలిటికల్ గవర్నెన్స్‌తో కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళతాం
- మన రాజకీయం ప్రజల కోసమే.. చేసిన మంచిని వివరిద్దాం
- సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- సాగునీటి ఎన్నికల్లో గెలుపునకు కృషిచేయాలని పిలుపు

- వివరాలు 6లో..

# మారిటైమ్ హబ్‌గా ఏపీ

- మారిటైమ్ పాలసీ -2024 లక్ష్యం
- తీర ప్రాంతాన్ని సద్వినియోగం చేద్దాం
- ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం

2



*రాష్ట్రంలో సుదీర్ఘ తీరప్రాంతాన్ని సద్వినియోగం చేసుకునేలా ఏపీని మారిటైమ్ హబ్‌గా తీర్చిదిద్దాలి. దీనిపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి. 1,053 కి.మీ పొడవైన తీరప్రాంతాన్ని ప్రభావితం చేస్తూ ప్రపంచస్థాయి సముద్రతీర రాష్ట్రంగా మారిటైమ్ పాలసీని రూపొందించాలి. వినూత్న విధానాలతో తీరప్రాంతాన్ని అభివృద్ధి చేయడం, మౌలిక వసతుల కల్పన, సమర్థవంతమైన పాలన ద్వారా సుస్థిర ఆర్థికవృద్ధి సాధించడమే ఏపీ విజన్.*

- సీఎం చంద్రబాబు నాయుడు

# 'ఈగల్'గా ఏఎన్‌టిఎఫ్!

- మత్తుపై క్షేత్రస్థాయిలో ఇక యుద్ధం
- టెక్నాలజీ సాయంతో గంజాయి నియంత్రణ
- విక్రేతలకు ప్రభుత్వ సంక్షేమం కట్
- పోలీసులూ.. మీ ప్రతాపం చూపండి
- ఐటీ మంత్రి నారా లోకేష్ ఆదేశం
- జిల్లాకొక నార్కోటిక్ కంట్రోల్ సెల్, రాణా
- అక్రమ రవాణా మార్గాలపై జేటీఎఫ్ డేగ కన్ను
- సబ్ కమిటీ భేటీలో హోంమంత్రి అనిత వెల్లడి



- వివరాలు 5లో..



## అంతర్జాతీయ స్థాయికి.. జగన్‌రెడ్డి అవినీతి బాగోతం

- దోపిడీలో ఆయనను మించిన వ్యక్తి లేడని ఎఫ్‌బీఐ పేర్కొంది
- విద్యుత్ కొనుగోళ్లలో ఒప్పందాలు, లంచాలను గుర్తించింది
- అమెరికా చట్టాల ప్రకారం ఏడాదిలో జడ్జిమెంట్ వస్తుంది
- అక్కడ జైలుకు భోజనం కుదరదు.. బ్రెడ్ ముక్కలు తినడం నేర్చుకోండి
- అనంతపురం సోలార్ పార్క్ పీపీఏలో తక్కువ రేటుకే ఒప్పందం జరిగింది
- అక్వాకల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ ఆనం వెంకట రమణారెడ్డి

8

## ఉద్యోగ కల్పనే మన టార్గెట్

- స్కిల్ సెన్సస్.. నిరుద్యోగులకు ఉపయుక్తమవ్వాలి
- ప్రీ అసెస్‌మెంట్‌తో అర్హతలను ఇంటిగ్రేట్ చేయండి
- స్కిల్ డెవలప్‌మెంట్ ప్రక్రియపై మంత్రి లోకేష్ సమీక్ష

4



## జల్ జీవన్‌కు జవసత్వాలు

- పథకాన్ని సమర్థంగా అమలు చేస్తాం..
- కేంద్రం నుంచి పూర్తి సహకారం కావాలి
- ప్రధాని మోదీకి డిప్యూటీ సీఎం పవన్ విజ్ఞప్తి
- సానుకూలంగా స్పందించిన ప్రధాని

2

## పోలవరం పనుల పురోగతిపై వెబ్‌సైట్

- ఎప్పటికప్పుడు వివరాలు అందులో నమోదు చేయాలి
- ఎడమకాలువలో మిగిలిన పనులు ప్రారంభించాలి
- లైనింగ్ పనులను నిర్ణీత వ్యవధిలో పూర్తిచేయాలి
- జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశం
- డిసెంబర్ మొదటివారంలో సీఎం సందర్శిస్తారని వెల్లడి



4

## విజయవాడ నగరాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు

- గత ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే తాగునీటి సమస్య
- ఐలా పరిధిలో ఇళ్లకు పైపులైన్లు నిర్మించి నీరివ్వాలి
- పెండింగ్ అమృత్ పనుల పూర్తికి చర్యలు చేపట్టాలి
- పురపాలక, పట్టణాభివృద్ధి మంత్రి పొంగూరు నారాయణ
- నిధుల కోసం సీఎంతో చర్చించి ముందుకెళతామని వెల్లడి

7

## వైద్య కళాశాలల్లో ఖాళీల భర్తీని వేగవంతం చేయాలి

- వైద్య విద్య బోధనలో ప్రమాణాలను పెంచాలి
- సమర్థులైన వైద్యులను సమాజానికి అందించాలి
- జాతీయస్థాయి ర్యాంకింగ్స్ సాధించేలా దృష్టిపెట్టాలి
- వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్
- ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రిన్సిపాళ్లతో సమీక్ష

9

# మారిటైమ్ హబ్‌గా ఏపీ

- మారిటైమ్ పాలసీ -2024 లక్ష్యం
- తీర ప్రాంతాన్ని సద్వినియోగం చేద్దాం
- ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో సుదీర్ఘ తీరప్రాంతాన్ని సద్వినియోగం చేసుకునేలా ఏపీని మారి టైమ్ హబ్‌గా తీర్చిదిద్దాలని,దీనిపై అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. 1,053 కి.మీ పొడవైన తీరప్రాంతాన్ని ప్రభావితం చేస్తూ ప్రపంచస్థాయి సముద్రతీర రాష్ట్రంగా మారిటైమ్ పాలసీని రూపొందించాలన్నారు. బుధవారం సచివాల యంలో దీనిపై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి ఏపీని "వరల్డ్ క్లాస్ మారిటైమ్ స్టేట్‌గా, వినూత్న విధానాలతో తీరప్రాంతాన్ని అభివృద్ధి చేయడం, మౌలిక వసతుల కల్పన,సమర్థవంతమైన పాలన ద్వారా సుస్థిర ఆర్థికవృద్ధి సాధించడం" రాష్ట్ర విజన్‌గా పేర్కొన్నారు.

### మారిటైమ్ పాలసీలో నాలుగు ముఖ్యాంశాలు:

పోర్ట్ డెవలప్‌మెంట్, ప్రాట్ ప్రాక్సిమల్ ఏరియా డెవలప్‌మెంట్, షిప్ బిల్డింగ్ క్లస్టర్, అనుబంధ సముద్ర కార్యకలాపాలు. ఇలా నాలుగు ముఖ్య ప్రతిపాదిత అంశాలు మారిటైమ్ పాలసీలో పొందుపరుస్తున్నట్లు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రతి అంశం కింద ఫోకస్ ప్రాంతాలు గుర్తించామని చెప్పారు.

### మారిటైమ్ హబ్ కోసం సీఎం ఆదేశాలు

1. హబ్, స్పోక్ మోడల్‌ను స్వీకరించడం ద్వారా హై కెపాసిటీ పోర్టుల అభివృద్ధిపై దృష్టి పెట్టడం.
2. పోర్ట్ ప్రాక్సిమల్ ప్రాంతాలు పరిశ్రమలు, ఆర్ అండ్ బీ, టూరిజం శాఖతో అనుసంధానించడం.
3. భవిష్యత్తు అభివృద్ధి కోసం రాష్ట్రంలోని మూడు పారిశ్రామిక కారిడార్లను అనుసంధానించడం.
4. ఏదైనా మౌలిక వసతుల కల్పన కోసం ప్రజలను భాగస్వాములను చేయడం.
5. ఫిషింగ్ హార్బర్‌లు, పోర్ట్‌ల అభివృద్ధి కోసం పీ4 మోడల్‌ను ప్రోత్సహించడం.
6. గ్లోబల్‌స్థాయి సంస్థలు రాష్ట్రంలో నౌకానిర్మాణం, ఓడల మరమ్మతుల పరిశ్రమలు నెలకొల్పేలా ఆకర్షించడం.
7. ఆర్‌ఓ-ఆర్‌ఓ, ఆర్‌ఓ-పాక్స్ సేవలతో సహా అంతర్గత జలమార్గాల కోసం హైబ్రిడ్ మోడల్‌ను అమలు చేయడం.
8. సముద్ర రంగంలో పర్యాటకం, గ్రీన్ ఎనర్జీ కార్యక్రమాలను ఏకీకృతం చేయడం.
9. ఏపీలో మారిటైమ్ యూనివర్సిటీ స్థాపించడానికి అందుకు అవసరమైన నైపుణ్యాభివృద్ధి, పరిశోధన తదితర అంశాలలో తోడ్పాటు కోసం ఇండియన్ మారిటైమ్ యూనివర్సిటీ, ఐఎంయు, సీఐఎంఎస్, ఐఐటీలను భాగస్వాములుగా చేసుకోవడం.
10. ఈ రంగంలో సంస్కరణల ద్వారా ఆర్బిట్రేషన్, డిస్ప్యూట్ రిజల్యూషన్ మెకానిజం కొరకు ఉత్తమ పద్ధతులను ప్రవేశపెట్టడం.

ఈ లక్ష్యాలను సాధించడానికి ఏపీ మారిటైమ్ బోర్డును బలోపేతంవంటివి చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. క్రూయిజ్ టెర్మినల్స్, ఫ్లోటెల్స్‌వంటి వాటితో మారిటైమ్ టూరిజం అభివృద్ధి చేయాలన్నారు. అలాగే, క్లీన్ ఎనర్జీ వినియోగించి స్వయం సమృద్ధి సాధించేలా పోర్టులను తీర్చిదిద్దాలన్నారు.

### ఎక్సిమ్ కార్గోలో రాష్ట్రం మొదటి స్థానం:

రాష్ట్రం ప్రస్తుతం నాన్ మేజర్ పోర్టుల కేటగిరీలో ఎక్సిమ్ కార్గో హ్యాండిల్‌లో 16శాతం వృద్ధితో దేశంలో రెండో ర్యాంకు సాధించిందని ఈ సందర్భంగా అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.15.89 లక్షల కోట్ల జీఎస్డీపీ సాధిస్తామని అంచనా వేశామన్నారు. సముద్ర ఆహార ఉత్పత్తుల ఎగుమతుల్లో గత ఆర్థిక సంవత్సరానికిగాను 32శాతం వృద్ధితో దేశంలోనే మొదటిస్థానంలో ఉన్నామన్నారు. 2023-24 సంవత్సరం జాతీయ జీడీపీలో రాష్ట్రవాటా 4.84 శాతంగా ఉందన్నారు.

### అటు పోర్టులు - ఇటు ఫిషింగ్ హార్బర్లు:

రాష్ట్రంలో ప్రస్తుతం మేజర్ పోర్టు విశాఖపట్నంతో సహా, నాన్ మేజర్ పోర్టులు 5, నిర్మాణంలో ఉన్న గ్రీన్ ఫీల్డ్ పోర్టులు 4, నోటిఫై చేసిన పోర్టులు 7 వరకు ఉన్నాయి. ఫిషింగ్ హార్బర్లు ఫేజ్ -1 కింద రాష్ట్రంలో జువ్వలదిన్నె, ఉప్పాడ, నిజాంపట్నం, మచిలీపట్నంలో నిర్మాణ దశలో ఉండగా, ఫేజ్-2 కింద బుడగట్లపాలెం (శ్రీకాకుళం), పూడిమడక (అనకాపల్లి), కొత్తపట్నం (ప్రకాశం), ఓడరేవు (బాపట్ల), బియ్యపుతిప్ప (పశ్చిమగోదావరి), మంచినీళ్లపేట (శ్రీకాకుళం) ఫిషింగ్ హార్బర్లు ప్రతిపాదన దశలో ఉన్నాయి. ఏపీ పోర్టు పాలసీ-2015లో పోర్టుల అభివృద్ధి, ఉత్తర-మధ్య భారతానికి సరుకు రవాణా, ప్రైవేట్ సెక్టార్‌కు ప్రోత్సాహం, పోటీ వాతావరణం, పారదర్శకతకు పెద్దపీట వేయడం జరిగింది. ఈసారి ఇంతకుమించి మారిటైమ్ పాలసీ-2024ని తీర్చిదిద్ది తుదిరూపం ఇచ్చే పనిలో అధికారులు ఉన్నారు.

---

## జల్ జీవన్‌కు జవసత్వాలు

## పథకాన్ని సమర్థంగా అమలు చేస్తాం..

- కేంద్రం నుంచి పూర్తి సహకారం కావాలి
- ప్రధాని మోదీకి డిప్యూటీ సీఎం పవన్ విజ్ఞప్తి
- సానుకూలంగా స్పందించిన ప్రధాని మోదీ



ఢిల్లీ (చైతన్య రథం): జల జీవన్ మిషన్ పథకాన్ని ఏపీలో పునరుజ్జీవింప చేస్తామని, అందుకు కేంద్ర సహకారం అవసరమని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రధాని నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ పర్యటనలోవున్న డిప్యూటీ సీఎం, బుధవారం ప్రధాని నరేంద్ర మోదీని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంలో పవన్ మాట్లాడుతూ 'దేశంలోని ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగు నీరు ఇవ్వాలనే బలమైన సంకల్పంతో రూపొందించిన జల్ జీవన్ మిషన్ పథకం లక్ష్యాలను ఏపీలో గత ప్రభుత్వం గాలికొదిలేసింది. కేంద్ర ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టును ఎన్డీయే సర్కారు ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకెళ్లేందుకు సన్నద్ధంగా ఉంది' అని ప్రధాని మోదీకి వివరించారు. జల్ జీవన్ మిషన్ పథకాన్ని సద్వినియోగం చేసుకునే విషయంలో రాష్ట్ర విజన్‌ను ప్రధాని మోదీకి పవన్ కళ్యాణ్ వివరించారు.

ఏపీలోని మారుమూల గ్రామాల్లో సైతం ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా మంచి నీరు అందించేందుకు జల్ జీవన్ మిషన్ పథకానికి కేంద్రం రూ.23 వేల కోట్లు కేటాయిస్తే, గత ప్రభుత్వం కేవలం రూ.2 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేయగలిగింది. గత ప్రభుత్వానికి శ్రద్ధ కొరవడటంతో పూర్తైన పనులు ఏమాత్రం ప్రయోజనకరం కాకుండా పోయాయని, నాసిరకం పనుల కారణంగా నిధులు దుర్వినియోగమయ్యాయని వివరించారు. ప్రస్తుత ప్రభుత్వం గతంలో చేసిన పథకం పనులను తగినవిధంగా ఉపయోగించుకొని, జల్ జీవన్ మిషన్ ఆశయాలకు తగినట్టుగా కొత్తగా పనుల్ని మొదలెట్టేందుకు సంపూర్ణ డీపీఆర్‌ను తయారు చేసిందని వివరించారు. పథకం ద్వారా గ్రామీణులందరికీ 24 గంటలు స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా, ఎలా ముందుకు వెళ్లాలనే పూర్తి ప్రణాళికతో దీన్ని రూపొందించామన్నారు. దీన్ని అమలు చేసేందుకు అవసరమైన అదనపు నిధులను కేంద్రం సానుకూల దృక్పథంతో మంజూరు చేయాలని ప్రధాని మోదీని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కోరారు. దీనివల్ల రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు నీటి సమస్య లేకుండా చూడాలనేది రాష్ట్ర ప్రభుత్వ ఆశయం'గా పవన్ వివరించారు.



ఏపీ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు బుధవారం ఢిల్లీ పార్లమెంట్ హౌస్‌లో లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాను మర్యాదపూర్వకంగా కలిశారు. త్వరలో జరుగనున్న 16వ ఏపీ శాసనసభ కొత్తసభ్యుల అవగాహన కార్యక్రమ ప్రారంభోత్సవానికి హాజరుకావాల్సిందిగా ఓంబిర్లాను ఆహ్వానించారు. ఈ సందర్భంగా లోక్ సభాపతి స్పందిస్తూ.. అవగాహన కార్యక్రమం విజయవంతం చేయడానికి లోక్‌సభా కార్యాలయం ద్వారా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.



ఏపీ టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయ్ కుమార్, ఏపీ టిడ్కో ఎండీ సునీల్‌కుమార్ బుధవారం హోంమంత్రి వంగలపూడి అనితను క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. 40వేలకు మించి నివాసముండే టిడ్కో గృహాల సమీపంలో పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని మంత్రికి వినతిపత్రం సమర్పించారు. 10వేల మంది నివసించే టిడ్కో గృహాల పరిధిలో పోలీస్ అవుట్ పోస్టులు పెట్టాలని కోరారు. అసాంఘిక కార్యకలాపాలకు ఆస్కారం లేకుండా అన్ని ఎన్టీఆర్ కాలనీల్లో సీసీ టీవీలను ఏర్పాటు చేసి నిఘా వ్యవస్థను పటిష్టం చేయాలని విజ్ఞప్తి చేశారు. అభ్యర్థనలను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటానని ఈ సందర్భంగా హోంమంత్రి హామీ ఇచ్చారు.

ముప్పైయేళ్ల చంద్రన్న స్మార్ట్ అండ్ హార్డ్‌వర్క్

# అభివృద్ధి.. సంక్షేమం.. సామాజిక న్యాయానికి పట్టం

సెప్టెంబరు 1, 1995న శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రిగా తొలుత బాధ్యతలు చేపట్టి
సెప్టెంబరు 1, 2024 నాటికి 30వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంలో.. మహోజ్వల విజయాలు కొన్ని.

## విజనరీ లీడర్ మన చంద్రన్న




సామాజిక న్యాయం

## పొగలేని పొయ్యి 'దీపం' పథకం

1. కట్టెల పొయ్యితో తన తల్లి పడ్డ కష్టం మరే తల్లి రాకూడదని 'దీపం' పథకం పెట్టారు మన చంద్రన్న
2. దీపం పథకం ద్వారా 65 లక్షల గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేశారు.
3. నేడు మూడు ఉచిత సిలిండర్లు ఇవ్వబోతున్నారు.





# ఉద్యోగ కల్పనే మన టార్గెట్

- స్కిల్ సెన్సస్.. నిరుద్యోగులకు ఉపయుక్తమవ్వాలి
- ప్రీ అసెస్‌మెంట్‌తో అర్హతలను ఇంటిగ్రేట్ చేయండి
- స్కిల్ డెవలప్‌మెంట్ ప్రక్రియపై మంత్రి లోకేష్ సమీక్ష



అమరావతి (చైతన్య రథం): స్కిల్ సెన్సస్ అంతిమంగా నిరుద్యోగ యువతకు ఉపయోగకరంగా ఉండాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. స్కిల్ సెన్సస్, స్కిల్ డెవలప్‌మెంట్ శాఖపై ఉండవల్లి నివాసంలో మంత్రి లోకేష్ బుధవారం సమీక్షించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... అసెస్‌మెంట్ చేయకుండా సెన్సస్ చేపట్టడంవల్ల ఎటువంటి ఉపయోగం ఉండదంటూ.. ప్రీ అసెస్‌మెంట్‌నూ వేగంగా పూర్తి చేయాలన్నారు. సెన్సస్‌తోపాటే యువత, విద్యార్థుల అర్హతలకు సంబంధించిన సర్టిఫికెట్లను ఇంటిగ్రేట్ చేయాలని, దీనివల్ల వారికి ఉద్యోగావకాశాలు మెరుగవుతాయన్నారు. బేసిక్ అసెస్‌మెంట్ చేయడానికి ఇన్ఫోసిస్ సంస్థ అంగీకరించినట్టు అధికారులు చెప్పారు. ఎన్యూమరేషన్ సమయంలో ఇళ్లవద్ద అందుబాటులో లేనివారు యాప్ ద్వారా సెల్ఫ్ ఎన్యూమరేషన్ చేసుకునే అవకాశాన్ని కల్పించినట్లు వివరించారు. సెన్సస్ పూర్తైన తర్వాత జె.పాల్ సంస్థ ద్వారా అనలిటిక్స్ కూడా త్వరితగతిన పూర్తిచేయాలని మంత్రి సూచించారు. స్కిల్ సెన్సస్ తర్వాత పూర్తి స్థాయి సమాచారాన్ని వివిధ పరిశ్రమలు, సంస్థలకు అందుబాటులోకి తెస్తే, అవసరమైన వారిని రిక్రూట్ చేసుకునే అవకాశంఉంటుందని లోకేష్ సూచించారు. రాష్ట్రానికి పెద్దఎత్తున తరలివస్తున్న కంపెనీ యాజమాన్యాలతో మాట్లాడి వారికి ఏవిధమైన సిబ్బంది అవసరమో తెలుసుకోవాలని, సంబంధిత అర్హతలుగల అభ్యర్థుల సమాచారాన్నివారికి అందుబాటులో ఉంచాలన్నారు. సెన్సస్‌డాటాను లింక్డ్‌ఇన్, నౌకరీ.కామ్, జాబ్ ఎక్స్ తదితర సంస్థలకు అనుసంధానిస్తే అయా ఏజన్సీల ద్వారా కూడా ఉద్యోగావకాశాలు లభిస్తాయమని మంత్రి తెలిపారు. ఉద్యోగార్థుల ఖచ్చితమైన సమాచారం కోసం పిఎఫ్, ఈఎస్‌ఐ, జిఎస్‌టి వంటి శాఖల సమాచారాన్ని కూడా ఇంటిగ్రేట్ చేయాలని సూచించారు. స్కిల్ డెవలప్ స్పెషల్ ప్రాజెక్టులపై మంత్రి సమీక్షించారు. ట్రైన్ అండ్ హైర్ ప్రాతిపదికన వివిధ యూనివర్సిటీల్లోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ద్వారా శిక్షణ ఇచ్చేందుకు ఐబిఎం, మైక్రోసాఫ్ట్ కంపెనీలు అంగీకారం తెలిపినట్లు అధికారులు తెలిపారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ (న్యాక్) ఆధ్వర్యాన అమరావతిలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుచేసి, నిర్మాణ రంగ కార్మికులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి సూచించారు. దీనిపై ఇప్పటికే ఎల్ అండ్ టి సంస్థతో చర్చలు జరుపుతున్నట్లు అధికారులు వివరించారు. రాష్ట్ర రాజధాని అమరావతిలో పెద్దఎత్తున నిర్మాణ కార్యకలాపాలు జరగనున్నందున.. నిర్మాణ రంగానికి సంబంధించిన కంపెనీలను రప్పించి శిక్షణ ఇప్పించాలని మంత్రి సూచించారు.

ఓంక్యాప్ ద్వారా విదేశాల్లో డిమాండ్ ఉన్న కోర్సుల్లో యువతకు శిక్షణ ఇవ్వాలన్నారు. ముఖ్యంగా జర్మనీలో నర్సింగ్ స్టాఫ్‌కు డిమాండ్ ఉన్నందున ఆ లాంగ్వేజ్‌లో ప్రభుత్వ నర్సింగ్ కళాశాలల్లో విద్యార్థులకు శిక్షణ ఇప్పించడానికి చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు. ప్రభుత్వ పాలసీకి లోబడి అమరావతిలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకూ త్వరితగతిన చర్యలు తీసుకోవాలని మంత్రి లోకేష్ అదేశించారు. సమావేశంలో స్కిల్ డెవలప్‌మెంట్ ముఖ్య కార్యదర్శి ఎస్ సురేష్‌కుమార్, స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండి జి గణేష్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరక్టర్లు జి అనిల్‌కుమార్, కె. రఘు, అసిస్టెంట్ మేనేజర్ మోహన్ ఇమ్మని తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం పనులపై
# వెబ్‌సైట్ రూపొందించాలి

- ఎప్పటికప్పుడు వివరాలు అందులో నమోదు చేయాలి
- ఎడమకాలువలో మిగిలిన పనులు ప్రారంభించాలి
- లైనింగ్ పనులను నిర్ణీత వ్యవధిలో పూర్తిచేయాలి
- జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశం
- డిసెంబర్ మొదటివారంలో సీఎం సందర్శిస్తారని వెల్లడి
- సాగునీటి సంఘాల ఎన్నికలకు ఏర్పాట్లపై సూచనలు
- ప్రాధాన్యతా ప్రాజెక్టులపై ఉన్నతాధికారులతో సమీక్ష



అమరావతి(చైతన్యరథం): పోలవరం ప్రాజెక్టు పనులకు సంబంధించి ఏరోజు ఎంత పనిజరిగిందో ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకునేందుకు వీలుగా వెబ్‌సైట్ రూపొందించి పనుల వివరాలు అందులో నమోదు చేయాలని జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు సూచించారు. డిసెంబర్ మొదటివారంలో పోలవరం ప్రాజెక్టును సందర్శించి డయాఫ్రం వాల్, ఈసీఆర్ఎఫ్ డ్యాం పనులకు సంబంధించిన షెడ్యూల్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేస్తారని వెల్లడించారు. సచివాలయంలో బుధవారం రాష్ట్రంలో ప్రాధాన్యతా ప్రాజెక్టులపై ఇరిగేషన్‌శాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్షనిర్వహించారు. పోలవరం ప్రాజెక్టులో కీలకమైన డయాఫ్రం వాల్ నిర్మాణం, ఈసీఆర్ ఎఫ్ నిర్మాణ పనులకు సంబంధించి ప్రాజెక్ట్ అధికారులు, కాంట్రాక్ట్ ఏజెన్సీ తయారు చేసిన వర్క్ షెడ్యూల్‌పై సమీక్ష నిర్వహించారు. డయాఫ్రం వాల్ నిర్మాణ పనులు మొదలు పెట్టడానికి ఎటువంటి ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలనే దానిపై చర్చించారు. దీంతోపాటు ప్రాజెక్టులో కుడి, ఎడమ కాలువలను కలిపే సొరంగాల నిర్మాణాల్లో మిగిలిన తవ్వకం పను లు, ఆదేవిధంగా లైనింగ్ పనులను వెంటనే మొదలు పెట్టి నిర్ణీత వ్యవధిలోగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. పోలవరం ఎడమ కాలువ పనులకు సంబంధించిన మిగిలిన పనులను పూర్తిచేయడానికి వీలుగా ఇప్పటికే టెండర్లు పూర్తికాగా పనులు మొదలు పెట్టాలని ఆదేశించారు. భూసేకరణ, పునరావాసం, నిర్వాసితులకు అందించాల్సిన నష్టపరిహారానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

### సాగునీటి సంఘాల ఎన్నికలకు ఏర్పాట్లు చేయాలి

డిసెంబర్ 8న జరిగే సాగునీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించే విధంగా అధికారులు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఇందుకోసం రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలు సమన్వయం చేసుకోవాలని సూచించారు. సాగునీటి సంఘాల ద్వారా కాలువలు, డ్రైన్స్ వంటి ఇరిగేషన్ పనులలో రైతుల భాగస్వామ్యంతో పాటు వారికి ప్రాతినిధ్యం లభిస్తుందని మంత్రి తెలిపారు. వీటితో పాటు హంద్రీ-నీవా, వెలిగొండ, చింతలపూడి, గోదావరి పెన్నా నదుల అనుసంధానం, బుడమేరు, ఐడీపీ రిపేర్లు, ఇరిగేషన్‌లో అత్యవసరంగా చేపట్టాల్సిన పనులు, గోదావరి డెల్టా డీపీఆర్‌లపై సంబంధిత అధికారులు, కాంట్రాక్ట్ ఏజెన్సీలతో సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్, కడ కమిషనర్ రాంసుందరరెడ్డి, ఈఎన్సీ ఎం.వెం కటేశ్వరరావు, పోలవరం సీఈ నరసింహమూర్తితో పాటు పలు ప్రాజెక్టుల సీఈలు, ఎస్ఈలు, కాంట్రాక్ట్ ఏజెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## మైనార్టీ విద్యార్థులకు
# ఉచిత డీఎస్సీ శిక్షణ

- ఎంప్యానల్ సంస్థల నుంచి దరఖాస్తుల ఆహ్వానం
- న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలోని మైనార్టీల విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణబద్ధంగా చర్యలు తీసుకుంటుందని న్యాయ, మైనారిటీ సంక్షేమశాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ తెలిపారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో డీఎస్సీ-2024ను కూటమి ప్రభుత్వం నిర్వహించబోతుందని తెలిపారు. ఇందులో భాగంగా డీఎస్సీకి హాజరయ్యే మైనార్టీవర్గాలకు చెందిన విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. మైనారిటీ విద్యార్థులైన ముస్లింలు, క్రైస్తవులు (బీసీ-సీ), సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్సీలు తదితరులకు ఉచిత కోచింగ్‌ను అందించడానికి అర్హులైన సంస్థలు, అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానించినట్లు మంత్రి తెలిపారు. మైనార్టీ సంక్షేమ శాఖ ద్వారా ప్రఖ్యాత ప్రైవేట్ సంస్థలతో ఎంప్యానెల్ చేయడం ద్వారా ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఇందుకోసం రాష్ట్రంలోని ఆసక్తిగల సంస్థలు, అభ్యర్థులు వెబ్‌సైట్: www.apcedmmwd.org పోర్టల్ ద్వారా లేదా డైరెక్టర్ కార్యాలయం, మైనారిటీల విద్యాభివృద్ధి కేంద్రం, స్వాతి థియేటర్ ఎదురు, భవానీపురం, విజయవాడ -520012కు డిసెంబరు 10వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు 0866-2970567, ఈ-మెయిల్ ఐడీ: cedmap2017@gmail.com సంప్రదించవచ్చని తెలిపారు. రాష్ట్రంలో మైనార్టీల అభివృద్ధికి, సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# 'ఈగల్'గా ఏఎన్‌టిఎఫ్!

- మత్తుపై క్షేత్రస్థాయిలో ఇక యుద్ధం
- టెక్నాలజీ సాయంతో గంజాయి నియంత్రణ
- విక్రేతలకు ప్రభుత్వ సంక్షేమం కట్
- పోలీసులూ.. మీ ప్రతాపం చూపండి
- ఐటీ మంత్రి నారా లోకేష్ ఆదేశం
- జిల్లాకొక నార్కోటిక్ కంట్రోల్ సెల్, ఠాణా
- మత్తు రవాణా మార్గాలపై జేటీఎఫ్ డేగ కన్ను
- గంజాయి సాగు, సరఫరాపై ఉక్కుపాదం
- సబ్ కమిటీ భేటీలో హోంమంత్రి అనిత వెల్లడి





అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ పూర్తిస్థాయి నియంత్రణకు యుద్ధం చేయాలని, ఇకపై క్షేత్రస్థాయిలోకి వెళ్లిఉక్కుపాదం మోపాలని విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల నియంత్రణకు ఏర్పాటైన మంత్రు ల ఉపసంఘం మూడో సమావేశం సచివాలయంలో జరిగింది. భేటీకి హోంమంత్రి వంగలపూడి అనిత అధ్యక్షత వహించారు. ముఖ్యమంత్రి ఆదేశాను సారం యాంటీ నార్కోటిక్స్ టాస్క్‌ఫోర్స్‌ను ఈగల్ (ఎలైట్ యాంటీ నార్కొటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్) గా మారుస్తూ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ విధివిధానాలపై సుదీర్ఘంగా చర్చించారు.

## టెక్నాలజీతో గంజాయి కట్టడి

రాష్ట్రంలో గంజాయి కట్టడికి పంటసాగును గుర్తిం చేలా అధునాతన టెక్నాలజీ వినియోగించాలని, పంట ధ్వంసానికి డ్రోన్లు వినియోగించాలని మంత్రి లోకేష్ సూచించారు. గంజాయి, డ్రగ్స్ నియంత్రణతోపాటు మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించేందుకు రాష్ట్రం లోని అన్ని పాఠశాలలు, కాలేజీలు, యూనివర్శిటీలు, గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో 10మందితో ఈగల్ కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. కమ్యూనిటీ పోలిసింగ్ జరగాలని, మహిళా సంఘాలు, ఆశా వర్కర్ల నూ భాగస్వామ్యం చేయాలని సూచించారు. డ్రగ్స్ దుష్పరిణామాలపై పాఠ్యాంశం రూపొందించి విద్యార్థు లకు బోధించాల్సిన అవసరం ఉందన్నారు. గంజాయి కేసుల్లో ఇరుక్కున్న వారి ఫోటోలను ప్రత్యేక వెబ్‌సైట్ లో, పోలీస్‌స్టేషన్‌లో పొందుపర్చాలని సబ్ కమిటీ నిర్ణయం తీసుకుంది.

## విక్రేతలకు ప్రభుత్వ సంక్షేమం కట్

గంజాయి, డ్రగ్స్‌వలన యువత భవిష్యత్ అంధకా రంలోకి వెళ్తోందని, మాదకద్రవ్యాల కారణంగా ఎన్నో కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని సమావేశం చర్చించింది. ఇప్పుడు కఠిన నిర్ణయాలు తీసుకోకపోతే అనేక సమస్యలు ఎదుర్కోక తప్పదని సబ్ కమిటీ అభి ప్రాయపడింది. గంజాయి, డ్రగ్స్ విక్రేతల కుటుంబాల కు ప్రభుత్వ సంక్షేమం కట్ చేసే ఆలోచనను మంత్రుల ఉపసంఘం సమావేశంలో చర్చించింది. దీనివలన గంజాయి, డ్రగ్స్‌ను అరికట్టే అవకాశం మెరుగుపడు తుందని సభ్యులు అభిప్రాయపడ్డారు. ఈ నిర్ణయాన్ని అమలు చెయ్యడానికి సాధ్యాసాధ్యాలు, ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న విధానాలు అధ్యయనం చెయ్యాలని అధికారులను ఆదేశించారు.

## దుష్పరిణామాలను పాదయాత్రలో ప్రత్యక్షంగా చూశా

పాదయాత్ర సమయంలో గంజాయి బాధిత కుటుం బాల వేదనను ప్రత్యక్షంగా చూశానని మంత్రి లోకేష్ ప్రస్తావించారు. 'అనేక కుటుంబాలు నన్ను కలిశాయి. గంజాయికి ఎలాగైనా ఫుల్‌స్టాప్ పెట్టాలని మహిళలం తా కోరారు. వీరంతా నిరుపేద కుటుంబాలకు చెందిన వారే. సమాజంలో అలాంటి పరిస్థితిని రూపుమాపడా నికి పోలీసులు క్షేత్రస్థాయికి అగ్రెసివ్‌గా వెళ్లాలని లోకేష్ సూచించారు. అందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలన్నారు. పంజాబ్‌లో డ్రగ్స్ నియంత్రణకు చేపడుతున్న చర్యలపై అధ్యయనం చేయాలని, ఇన్‌ఫ్లూయెన్సర్స్‌తో అవగాహన కల్పించాల న్నారు. ఈగల్ టీమ్‌కు న్యాయపరమైన శిక్షణ కోసం సెమినార్ నిర్వహించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తం గా మెగా ర్యాలీ నిర్వహణపైనా సమావేశంలో చర్చిం చారు. ఇప్పటికే ఈగల్ టోల్‌ఫ్రీ నెంబర్ 1972ను సీఎం చేతుల మీదుగా వర్చువల్‌గా ప్రారంభించారు. ఈగల్ లోగోను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు చేపట్టబోయే కార్యక్ర మాలను పోలీసు ఉన్నతాధికార్లు వివరించారు.

## జిల్లాకొక నార్కోటిక్ కంట్రోల్ సెల్: అనిత

మంత్రుల సబ్ కమిటీకి అధ్యక్షత వహించిన హోం మంత్రి అనిత మాట్లాడుతూ గంజాయి సాగు, సరఫరా పై ఉక్కుపాదం మోపేలా ప్రతిజిల్లాలో నార్కోటిక్ కం ట్రోల్ సెల్, నార్కోటిక్ పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేయను న్నట్టు వెల్లడించారు. ప్రజలను చైతన్యపరచి డ్రగ్స్ వాడ కాన్ని పూర్తిగా నిరోధిస్తామని స్పష్టం చేశారు. 'మహా సంకల్పం' పేరిట భారీ అవగాహన సదస్సుల నిర్వహ ణకు కసరత్తు జరుగుతోందన్నారు. స్లోగన్స్, ప్లెడ్జ్‌లతో రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామస్థాయి కమిటీల ద్వారా అవగాహన సదస్సుల నిర్వహణకు ప్రణాళిక రచిస్తు న్నట్టు తెలిపారు. పాఠశాలలు, కాలేజీలు,యూనివర్సిటీ లు, గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలోని యువత ను భాగస్వామ్యంచేసి పెద్దఎత్తున అవగాహనా కార్య క్రమాలు నిర్వహించనున్నట్టు వెల్లడించారు. అవగాహన సదస్సులతోపాటు ఐ అండ్ పీఆర్, ఏపీ డ్రోన్ కార్పొరేషన్ల భాగస్వామ్యంతో ప్రచారాన్ని విస్తృతం చేసి.. మత్తురహిత రాష్ట్రాన్ని ఆవిష్కరిస్తామని స్పష్టం చేశారు.

గంజాయి, డ్రగ్స్ సమాచారం అందిన మరుక్షణం చర్యలు తీసుకునేలా పటిష్ఠ వ్యవస్థను రూపొందిస్తున్నా మన్నారు.గంజాయి సాగు, సరఫరాపై డేగకళ్లతో నిఘా పెట్టామని హోంమంత్రి పేర్కొన్నారు. గంజాయి, డ్రగ్స్ గమ్యస్థానాలను అంతమొందిస్తామన్నారు. జాయింట్ టాస్క్‌ఫోర్స్ ద్వారా మత్తు రవాణా మార్గాలను మట్టు బెడతామన్నారు.

## ప్రత్యామ్నాయ పంటలకు గిరిజన సంక్షేమ శాఖ సహకారం

గంజాయి పండించకుండా అవగాహన కల్పించడంతో పాటు వారికి ప్రత్యామ్నాయం కూడా కల్పిస్తున్నామని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి సమావేశంలో చర్చించారు. ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవడానికి ఉచితంగా విత్తనాలు, ఎరువులు అందించాలని నిర్ణయం తీసుకున్నట్టు ఆమె సమావేశంలో వివరించారు. సబ్ కమిటీ సమావేశంలో ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర, ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్, డీజీపీ ద్వారకా తిరుమలరావు, ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఈగల్ ఆకే రవికృష్ణ, ఇతర పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నారావారిపల్లెకు చంద్రబాబు, లోకేష్





తిరుపతి (చైతన్య రథం): నారావారిపల్లెలో గురువారం నిర్వహించనున్న రామ్మూర్తి నాయుడి కర్మ క్రియలలో పాల్గొనేందుకు బుధవారం రాత్రి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఐటీ మంత్రి నారా లోకేష్ నారావారిపల్లెకు చేరుకున్నారు. ముఖ్యమంత్రి సోదరుడు, చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తినాయుడు గతవారం తుది శ్వాస విడిచిన విషయం తెలిసిందే. ఆయన కర్మ క్రియలలో పాల్గొనేందుకు బుధవారం సాయంత్రం 6.35 గం.లకు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని తితిదే ఈవో, జిల్లా అధికార్లు మర్యాదపూర్వకంగా రిసీవ్ చేసుకున్నారు. వీరిలో టీటీడీ ఈవో శ్యామలరావు, జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు, టీటీడీ సీవీ ఎస్వో శ్రీధర్, అదనపు ఈఓ సీహెచ్ వెంకయ్య చౌదరి, శ్రీకాళహస్తి, సత్యవేడు, తిరుపతి, నగరి ఎమ్మెల్యేలు బొజ్జల సుధీర్‌రెడ్డి, కోనేటి ఆదిమూలం, ఆరని శ్రీనివాసులు, భానుప్రకాష్, ఎంఎల్‌ఏ థామస్, ఎంఎల్సీ బల్లి కళ్యాణ చక్రవర్తి తదితరులు ఉన్నారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రి నారా లోకేష్ ఉన్నారు. అనంతరం ముఖ్యమంత్రి రేణిగుంట విమానాశ్రయం నుండి నారావారి పల్లెకు రోడ్డు మార్గాన బయలుదేరారు.



# తక్కువ సమయంలోనే
# 52.45 లక్షల సభ్యత్వాలు ఓ చరిత్ర

- మంత్రి లోకేష్‌కు సీఎం చంద్రబాబు ప్రత్యేక అభినందన
- తొలి 10 స్థానాల్లో నిలిచిన ఎమ్మెల్యేలు, నేతలకు ప్రశంసలు
- శాశ్వత సభ్యత్వ డబ్బుతో కార్యకర్తల కుటుంబాలకు సాయం
- పొలిటికల్ గవర్నెన్స్‌తో కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళతాం
- మన రాజకీయం ప్రజల కోసమే..చేసిన మంచిని వివరిద్దాం
- సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- సాగునీటి ఎన్నికల్లోనూ గెలుపునకు కృషిచేయాలని పిలుపు





అమరావతి(చైతన్యరథం): ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు, గ్రామస్థాయి కార్యకర్తలతో టీడీపీ జాతీయ అధ్యక్షుడు, సీఎం చంద్రబాబు బుధవారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. సభ్యత్వ నమోదులో మొదటి 10 స్థానాల్లో నిలిచిన నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, నాయకులను అభినందించారు. తక్కువ సమయం లోనే రికార్డు స్థాయిలో 52 లక్షల సభ్యత్వాలకు చేర్చడంపై ప్రత్యేకంగా మంత్రి లోకేష్‌కు అభినందనలు తెలిపారు. పార్టీ సభ్యత్వాన్ని గత నెల 26న ప్రారంభించగా ఇప్పటికీ 52.45 లక్షల మంది కార్యకర్తలు సభ్యత్వం తీసుకోవడం ఒక చరిత్రగా అభివర్ణించారు. రాజంపేట, కుప్పం, కళ్యాణదుర్గం, పాలకొల్లు, ఆత్మకూరు, మంగళగిరి, కనిగిరి, కోదూరు, వినుకొండ, కావలి నియోజకవర్గాలు టాప్ 10లో ఉన్నాయి.. తెలంగాణలో కూడా సభ్యత్వ నమోదు వేగం పుంజుకుంటోందని తెలిపారు.

### కార్యకర్తల కుటుంబాలను ఆదుకుంటాం

రూ.లక్షతో శాశ్వత సభ్యత్వ విధానం మొదటిసారి తెచ్చాం..దీనికి కూడా అనూహ్య మైన స్పందన వస్తోంది. శాశ్వత సభ్యత్వ రుసుము ద్వారా వచ్చే నగదుతో నిరుపేద కార్యకర్తల కుటుంబాలను ఆదుకుంటాం. గతంలో రూ.100లతో రూ.2 లక్షలు బీమా ఉండేది.. ఇప్పుడు దానిని రూ.5 లక్షలకు పెంచాం. రాబోయే రోజుల్లో కార్యకర్తలను ఆర్థికంగా, రాజకీయంగా పైకి తీసుకొస్తాం. ఐదేళ్లలో పార్టీ కేడర్‌కు రూ.140 కోట్లు బీమా, ఆరోగ్యం, విద్య కోసం సాయం అందించాం. అన్నివిధాలా దెబ్బతిన్న రాష్ట్రాన్ని గాడిన పెడుతూనే పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు ఇచ్చాం. సరైన మనిషిని..సరైన చోట ఉంచుతామన్న మాటకు కట్టుబడి పార్టీ కోసం శ్రమించిన వారిని పదవుల్లో నియమిస్తున్నాం. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా మొన్నటి ఎన్నికల్లో పనిచేశారు. గత అరాచక పాలనలో మన కార్యకర్తలు ప్రాణాలు, ఆస్తులు పోగొట్టుకున్నా రు. అయినా భయపడకుండా పోరాటం చేయడం వల్ల 57 శాతం ఓట్లతో 93 శాతం స్ట్రైక్ రేట్‌తో కూటమి విజయం సాధించింది. ఓడిపోయిన 11 సీట్లు కూడా అతి తక్కువ మెజారిటీతో ఓడామని గుర్తుచేశారు. కొత్తగా పొలిటికల్ గవర్నెన్స్ విధానం తీసుకొ చ్చాం. పార్టీని ప్రభుత్వంతో అనుసంధానం చేసి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళతా మని చెప్పారు. టీడీపీ బలోపేతానికి అన్ని ఆర్గనైజేషన్లలో పార్టీ నాయకత్వాన్ని నియమి స్తామని తెలిపారు.

### సాగునీటి సంఘాల ఎన్నికల్లో విజయానికి కృషిచేయాలి

త్వరలో సాగునీటి సంఘాలు, కో-ఆపరేటివ్ ఎన్నికలు జరగనున్నాయి. వీటిల్లో కూడా కూటమి అభ్యర్థులే విజయం సాధించేలా పనిచేయాలని పిలుపునిచ్చారు. రోడ్ల మరమ్మతులకు రూ.1400 కోట్లు మంజూరు చేశాం..సంక్రాంతి నాటికి రాష్ట్రంలో ఎక్క డా రోడ్లపై గుంతల్లేకుండా చేస్తామని తెలిపారు.

యువతకు ఉద్యోగ కల్పనే ప్రధాన లక్ష్యంగా ముందుకెళుతున్నాం..మనం చేసే రాజకీయం కేవలం ప్రజల కోసమే. ప్రజల ను చైతన్యవంతం చేస్తూ మనం చేస్తున్న మంచి కార్యక్రమాలను వివరించాలని సూచిం చారు. ఇది సంక్షేమానికి పెద్దపీట వేసే ప్రభుత్వం..అభివృద్ధికి నాంది పలుకుతున్నాం.. సుపరిపాలనకు ప్రాధాన్యతనిస్తున్నామని తెలిపారు. అధికారాన్ని అడ్డంపెట్టుకుని తప్పులు చేసిన వారిని చట్టపరంగా శిక్షపడేలా చేస్తామని హెచ్చరించారు. గత ఐదేళ్లు విచ్చలవిడితనంతో ఎక్కడికక్కడ భూ సమస్యలు సృష్టించారని, త్వరలోనే రెవెన్యూ సదస్సు లు నిర్వహించి పరిష్కరిస్తామని వెల్లడించారు.

---

## ఎర్ర చందనం అమ్మకాలు, ఎగుమతికి
# సింగిల్ విండో విధానం మేలు

- అటవీ శాఖ సింగిల్ విండోకు ఏపీ కస్టోడియన్‌గా ఉంటుంది
- కేంద్ర అటవీ, పర్యావరణ మంత్రి భూపేంద్రను కోరిన పవన్ కళ్యాణ్



అమరావతి (చైతన్య రథం): ఎర్రచందనం అమ్మకాలు, ఎగుమతుల ప్రక్రియను సింగల్ విండో విధానానికి మార్చాలని, దీనిద్వారా అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించే 'ఈ-వేలం'లో మెరుగైన ఫలితాలు వస్తాయని కేంద్ర అటవీ, పర్యావరణ మంత్రి భూపేంద్ర యాదవ్‌కు ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నివేదించారు. ఢిల్లీ పర్యటనలో వున్న పవన్ బుధవారం ఉదయం భూపేంద్ర యాదవ్‌తో భేటీ అయ్యారు. ఎర్రచందనం రక్షణ, స్మగ్లింగ్ నిరోధం, దుంగల అమ్మకం విషయంలో అను సరిస్తున్న విధానాలమీద కేంద్ర మంత్రితో చర్చించారు. 'బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా ప్రతిపాదనల ప్రకారం ఎర్ర చందనం అమ్మకం,ఎగుమతి విషయంలో సింగిల్ విండో విధానం మేలు. దానికి కస్టోడియన్‌గా ఏపీకి బాధ్యతలు అప్ప గించే ప్రతిపాదనను పరిశీలించండి. ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ ఆధ్వర్యంలో ఎర్రచందనం గ్రేడింగ్, వేలం, ఎగుమతి సాగిస్తుంది. తద్వారా ఈ-వేలం ద్వారా రెవెన్యూ పెరుగుతుంది అన్నారు.



### ఏ రాష్ట్రంలో పట్టుబడినా...

ఎర్రచందనం అరుదైన వృక్ష సంపద. ఆంధ్రప్రదేశ్ అటవీ ప్రాంతం లోనే పెరుగుతుంది. ఈక్రమంలో కేంద్రం నిబంధనలను సవరించి ఆంధ్ర ప్రదేశ్ వెలుపల పట్టుబడిన ఎర్ర చందనం సైతం సింగిల్ విండో వేలం లో భాగం కస్టోడియన్‌గా ఉండే ఏపీకే దక్కేలా చూడాలి. దీనివల్ల ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం పట్టుబడిన ఎర్రచందనం అమ్ముకోవడానికి కుదరదు. అమ్మకాలు, ఎగుమతులు ఒకే విధానం ద్వారా కొనసాగుతుంది. కేంద్ర పర్యవేక్షణతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కస్టోడియన్‌గా కొనసాగుతుంది" అని పవన్ కల్యాణ్ వివరించారు.

---

## గోదావరి, గండికోట అభివృద్ధికి
# రూ.113 కోట్లు

- కేంద్ర పథకం సాస్కి కింద నిధుల విడుదల
- రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధి దిశగా అడుగులు
- పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్

అమరావతి(చైతన్యరథం): పర్యాటకాంధ్రప్రదేశ్‌కు బాటలు వేస్తూ అఖండ గోదావరి, గండికోట అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ పథకమైన సాస్కి (స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ ఇన్వెస్ట్‌మెంట్) ద్వారా రూ.113.751 కోట్ల నిధులు విడుదలయ్యాయని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ కందుల దుర్గేష్ వెల్లడించారు. ఈ మేరకు కేంద్ర ఆర్థిక శాఖ నిధులు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నిధుల విడుదలకు సహకరించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సాస్కి స్కీం 2024 -25 ద్వారా విడుదల చేసిన నిధులతో రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి నూతనోత్తేజం వచ్చిందని పేర్కొన్నారు. ఈ నిధులతో అఖండ గోదావరి, గండికోట ప్రాంతాల్లో మౌలిక వసతులు, సౌకర్యాల కల్పనతో పాటు పర్యాటకులను ఆకర్షించేలా ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. గండికోటను ఇండియన్ గ్రాండ్ కేనియన్‌లా అభివృద్ధి చేయవచ్చన్న డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ఆలోచనలను ఆచరణలో చేసి చూపిస్తామని తెలిపారు. కేంద్రం సాస్కి స్కీం ద్వారా తొలి విడతగా 66 శాతం నిధులు మంజూరు చేసిందని, ఆ నిధుల్లో 75 శాతం వినియోగించాక మిగతా 34 శాతం విడుదల చేస్తుందని ఉత్తర్వులో పేర్కొన్న టు వివరించారు. కీలకమైన ప్రాజెక్టులను తగిన విధంగా అభివృద్ధి చేయడం ద్వారా రాష్ట్రంలోని పర్యాటకులనే కాకుండా జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులను సైతం ఆకర్షించవచ్చని తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం తరఫున సంబంధిత ప్రాజెక్టులకు సంబంధించిన సమగ్ర నివేదిక(డీపీఆర్)లను కేంద్రానికి సమర్పించామని గుర్తుచేశారు. ఏపీ పర్యాటక రంగ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక సహకారం ఉంటుందని సెప్టెం బర్‌లో బెంగుళూరులో జరిగిన దక్షిణాది రాష్ట్రాల పర్యాటక మంత్రుల సదస్సులో ఇచ్చిన హామీని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ నిలుపుకున్నారని మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాబోయే ఐదేళ్లలో రాష్ట్రాన్ని పర్యాటక రంగంలో నెంబర్ 1గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ధీమా వ్యక్తం చేశారు.

# కూటమి ప్రభుత్వంలోనే బీసీలకు మంచిరోజులు

- బీసీ కులాల అభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్లే నిదర్శనం
- అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ ఏర్పాటు శుభపరిణామం
- సీఎం చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ వెన్నుదన్నుగా ఉన్నారు
- గత ప్రభుత్వ హయాంలో ఓటు బ్యాంకుగానే చూశారు
- ఎక్సైజ్, గనులు, భూగర్భవనరుల మంత్రి కొల్లు రవీంద్ర
- అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్‌గా పాపారావు బాధ్యతలు



విజయవాడ(చైతన్యరథం): రాష్ట్ర బడ్జెట్‌లో 2024-25 ఏడాదికి బీసీ సంక్షేమానికి కూటమి ప్రభుత్వం రూ.39,007 కోట్లు కేటాయించడం జరిగిందని ఎక్సైజ్, మైన్స్ జియాలజీ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. బుధవారం విజయవాడలోని గొల్లపూ డి బీసీ సంక్షేమ భవనంలో రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా చిలకలపూడి పాపారావు బాధ్యతలు స్వీకరణ కార్యక్రమానికి మంత్రితో పాటు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, మాజీ రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లా డుతూ ఎన్నికల ముందు ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌లో పేర్కొన్న అన్ని అంశాలనూ అమ లుచేయడానికి సీఎం చంద్రబాబు కృతనిశ్చయంతో ఉన్నారన్నారు. ఇందులో భాగంగా 15 మంది కార్యవర్గ సభ్యులతో అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం శుభపరిణామమన్నారు. తొలి నుంచి అగ్ని కుల క్షత్రియులకు చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ వెన్నుదన్నుగా నిలుస్తున్నారన్నారు. 2014-19 ప్రభుత్వ కాలంలోనే కార్పొరేషన్ల ఏర్పాటు కు చర్యలు తీసుకోవడం జరిగిందని, వాటికి నిధులు కూడా కేటాయించడం జరిగిందని గుర్తు చేశారు. అయితే 2019లో ప్రభుత్వం మారడంతో కార్పొరేషన్లను నిర్వీర్యం చేయ డమే గాక ఒక్క రూపాయి నిధులు కూడా వాటికి కేటాయించలేదన్నారు. బీసీ నేతగా ఉన్న నన్ను గత ప్రభుత్వం చేయని తప్పుకు అక్రమ కేసులో ఇరికించి 54 రోజులపాటు జైల్లో పెట్టి బాధపెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ కూటమి ప్రభుత్వంలో బీసీలకు మంచిరోజులు వచ్చాయన్నారు. తాజాగా బడ్జెట్‌లో బీసీ వెల్ఫేర్‌కు రూ.39 వేల కోట్లు కేటాయించడం జరిగిందని, వాటిని తగిన విధంగా కార్పొరేషన్లకు ఇవ్వడం జరుగుతుం దన్నారు. అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన చిలకలపూడి పాపారావు పదవికి మరింత వన్నె తెచ్చి భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

### గత ప్రభుత్వం నిధులు కేటాయించలేదు

ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో బీసీలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసినా నిధులు మాత్రం కేటాయించలేదన్నారు. కార్పొరేషన్ల పేరుతో కుర్చీలయితే ఇచ్చారు కానీ డబ్బులు మాత్రం ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ నాయకత్వంలో బీసీ సామాజిక వర్గాలకు తప్పక న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. అగ్నికుల క్షత్రియుడినైన తనకు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి 50 వేల మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపించిన ఘనత పవన్‌కళ్యాణ్‌కే దక్కుతుందన్నారు. మాజీ రాజ్యసభసభ్యులు మోపిదేవి వెంకటరమణ మాట్లాడుతూ టీడీపీ, బీజేపీ, జనసేన ప్రభుత్వం బీసీలకు న్యాయం జరుగుతోందన్నారు. ఈ ప్రభుత్వంలో పదవీ బాధ్యతలు చేపడుతున్న బీసీ నాయకులంతా బాధ్యతతో పనిచేసి రాబోయే రోజుల్లో ఉన్నతస్థాయికి చేరాలని ఆకాంక్షించారు.

### అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ ఆనందంగా ఉంది

రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు మాట్లాడు తూ వివిధ జిల్లాలకు చెందిన 15 మంది కార్యవర్గ సభ్యులతో అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. తనను నమ్మి ఈ బాధ్యతలు అప్పగించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, మంత్రి లోకేష్ సలహా లు, సూచనలకు తగ్గట్టుగా నడుచుకుని అగ్నికుల క్షత్రియుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి వెనుకబడిన వర్గాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానన్నారు. అగ్నికుల క్షత్రియుల్లో వివిధ వృత్తులు పాటిస్తున్న వారు ఉన్నారని, గంగపుత్రులకు మేలు చేసేలా చర్యలు చేపడతా మని వెల్లడించారు. ముందుగా బీసీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ జేఎండీ ఉమాదేవి కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, అభిమానులు, అగ్నికుల క్షత్రియ సంఘాల నాయకులు, బీసీ నేతలు, బీసీ వెల్ఫేర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---

## విజయవాడ నగరాభివృద్ధికి
# ప్రత్యేక ప్రణాళికలు

- గత ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే తాగునీటి సమస్య
- ఏలా పరిధిలో ఇళ్లకు పైపులైన్లు నిర్మించి నీరివ్వాలి
- పెండింగ్ అమృత్ పనుల పూర్తికి చర్యలు చేపట్టాలి
- పురపాలక, పట్టణాభివృద్ధి మంత్రి పొంగూరు నారాయణ
- నిధుల కోసం సీఎంతో చర్చించి ముందుకెళతామని వెల్లడి



విజయవాడ(చైతన్యరథం): గత ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే విజయవాడలో కొన్నిచోట్ల తాగునీటి సమస్య ఉందని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ అధికారులు, ప్రజాప్రతినిధులతో బుధవారం ఆయన సమీక్షించారు. విజయవాడ ఈస్ట్ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు, వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర, కార్పొరేషన్ అధికారులు హాజరయ్యారు. వీఎంసీ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పనులు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులతో పాటు ఇతర అంశాలపై చర్చించారు. నగరంలోని కొన్ని ప్రాంతాల్లో తాగునీరు సరిగా అందడం లేదని ఎమ్మెల్యేలు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఈ సమస్య పరిష్కారానికి కొన్నిచోట్ల ట్యాంకులు నిర్మించాలని అధికారులు తెలిపారు. వెంటనే ఆయా ట్యాంకుల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని.. అవసరమైన నిధులను వీఎంసీ జనరల్ ఫండ్స్ నుంచి కేటాయించాలని మంత్రి ఆదేశించారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో అమృత్ పథకం నిధులు విడుదల కాలేదని.. ఆ నిధులు వచ్చి ఉంటే విజయవాడ నగరంలో తాగునీటికి కొరత ఉండేది కాదన్నారు. కార్పొరేషన్ పరిధిలో చేపట్టిన ఇంజినీరింగ్ పనులపై సుదీర్ఘంగా చర్చించారు. అమృత్ 1.0 పథకంలో చేపట్టిన పనులు ప్రస్తుతం ఏ దశలో ఉన్నాయి..వాటి పూర్తికి ఎంతమేర నిధులు అవసరమని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇంటింటికీ నీటి కొళాయి కనెక్షన్ల వివరాలు, పూర్తిస్థాయిలో ప్రతి ఇంటికీ రక్షిత నీటి సరఫరాకు అవసరమయ్యే నిధుల వివరాల గురించి సమాచారం అడిగి తెలుసుకున్నారు. ఇక ఆటోనగర్ ఇండస్ట్రియల్ ఏరియా పరిధిలో గురునానక్ నగర్‌లో ఉన్న సుమారు 400 ఇళ్లకు తాగునీటి సరఫరా ఇవ్వడం లేదనే విషయాన్ని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. అయితే ఏలాతో ఉన్న సాంకేతిక పరమైన కారణాలతో కార్పొరేషన్ నుంచి తాగునీటి పైపులైన్ ఇవ్వలేదనే విషయాన్ని కమిషనర్ ధ్యానచంద్ర మంత్రికి తెలిపారు. ఆయా ఇళ్లకు వెంటనే తాగునీరు అందిం చేందుకు అవసరమైన పైపులైన్‌లు నిర్మించాలని మంత్రి వెంటనే అధికారులను ఆదేశిం చారు. అయితే సాంకేతిక పరమైన అవరోధాలు తొలగేందుకు అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని సూచించారు. బుడమేరు వరదతో పాడైన రోడ్లను కూడా త్వరితగ తిన నిర్మించాలని ఆదేశించారు. వరద కాల్వల నిర్వహణ, సివరేజ్ వాటర్ డ్రెయిన్ల నిర్మాణంపైనా చర్చించారు. డ్రెయిన్‌లలో ఉన్న పూడికతీత పనులు కొనసాగుతున్నాయని... త్వరితగతిన సిల్ట్ తొలగింపు పనులు పూర్తిచేయాలని ఆదేశించారు. వాంబే కాలనీలో ఉన్న కొంతమందికి ఇళ్ల పట్టాలు ఇవ్వాలనే అంశాన్ని ఎమ్మెల్యే బోండా ఉమా మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. అసైన్డ్ భూముల్లో ఉన్న వాటికి ఇళ్ల పట్టాలిచ్చే అంశంపై వెంటనే ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్‌తో మంత్రి మాట్లాడారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. విజయవాడ సమగ్ర అభివృద్ధికి అవసరమైన చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని.. త్వరలోనే దానికి సంబంధించి అవసరమైన నిధుల గురించి సీఎంతో చర్చించి ప్రణాళిక ప్రకారం ముందుకెళతామని స్పష్టం చేశారు.

---

# ఉజ్వల దశకు ఖాదీ

### పరిశ్రమ అభివృద్ధికి అధికారులతో కలిసి పనిచేస్తా
### ఖాదీ, గ్రామీణ పరిశ్రమల బోర్డు చైర్మన్ కస్తూరి

అమరావతి (చైతన్య రథం): ఖాదీ బోర్డు ద్వారా గ్రామాల్లోని యువతలో చైతన్యం తీసుకొచ్చి ప్రతి ఇంట్లో ఒక ఎంటర్‌ప్రెన్యూర్‌ను తయారు చేస్తామని ఆంధ్రప్రదేశ్ ఖాదీ, గ్రామీణ పరిశ్రమల బోర్డు చైర్మన్ కస్తూరి కోటేశ్వరరావు చౌదరి తెలిపారు. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్ర బీసీ సంక్షేమ మంత్రి సవిత.. బోర్డు చైర్మన్‌గా కేకే చౌదరితో బుధవారం ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా కెకె మాట్లాడుతూ సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన తనకు బోర్డు చైర్మన్ బాధ్యతలు అప్పగించిన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఎన్ని కష్టాలెదురైనా పాదయాత్రలో లోకేష్‌కు చేదోడువాదోడుగా పని చేశానన్నారు. యువతకు 20లక్షల ఉద్యోగాల కల్పనలో ఖాదీ బోర్డునుంచి భాగస్వామ్యం అవుతామన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఒక ఖాదీ బోర్డు ఉండేలా కృషి చేస్తానని, ప్రతి పంచాయతీలో యువతకు అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు.

చేనేత మంత్రి సవిత మాట్లాడుతూ ప్రతి ఇంటినుంచి పారిశ్రామికవేత్తను తయారు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, ఇందుకు ఎంఎస్ఎంఈ, ఖాదీ గ్రామీణ బోర్డు ద్వారా యూనిట్ల ఏర్పాటుకు ప్రోత్సాహకాలు, సబ్సిడీ రుణాలు అందిస్తామన్నారు. ప్రతి జిల్లా, నియోజకవర్గాల్లో ఖాదీ యూనిట్ల ఏర్పాటుచేసి, ఉపాధి అవకాశాలు మెరుగుపర్చాలన్నారు.

ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసిన వారికి పదవులు వస్తున్నాయని, ఇది మంచి పరిణామమన్నారు. ప్రభుత్వం 20-30 ఏళ్లపాటు అధికారంలోవుంటే ప్రజలకు మంచి జరిగి, రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుందన్నారు. ప్రపంచంలో ఏపీ నంబర్ వన్‌గా ఉండేలా సమష్టిగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ రాబోయే కాలంలో టైలరింగ్‌లో శిక్షణ ఇవ్వడంతోపాటు వారు జీవితాల్లో స్థిరపడే విధంగా కుట్టుమిషన్లు ఇచ్చి మహిళలను ఆదుకుంటామన్నారు. దీని ద్వారా ఉపాధి అవకాశాలు పొందుతారన్నారు. అప్పగించిన బాధ్యతలను సద్వినియోగం చేసుకుని, 10మందికి ఉపయోగపడేలా పనిచేస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని చైర్మన్ కెకెకు సూచించారు. రాష్ట్ర రవాణా మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు యువరక్తానికి పట్టంగడుతున్నారన్నారు. అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తి కేకే చౌదరి ఖాదీ గ్రామీణ పరిశ్రమల బోర్డు చైర్మన్‌గా మంచి ఫలితాలు




సాధిస్తారని ఆకాంక్షించారు. రోడ్లు, భవనాల మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ కష్టపడిన వారికి పదవులు వస్తాయనడానికి కేకే చౌదరి ఉదాహరణ అన్నారు. గత ప్రభుత్వం ఖాదీ బోర్డును భ్రష్టుపట్టించిందని, ఇప్పుడు ఖాదీ బోర్డును గాడిలోపెట్టే విధంగా కొత్త చైర్మన్ కృషి చేయాలన్నారు. వారానికి ఒకసారి అయినా ఖాదీని అందరూ ధరించి ఆదరించాలన్నారు. ఏపీఎస్ ఆర్టీసీ మాజీ చైర్మన్ వర్ల రామయ్య మాట్లాడుతూ ఏపీ ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల బోర్డు చైర్మన్‌గా కేకే చౌదరి సఫలీకృతం కావాలని ఆకాంక్షించారు. దివ్యాంగుల సంస్థ మాజీ చైర్మన్ జి. కోటేశ్వరరావు, సీడ్ యాప్ చైర్మన్ దీపక్‌రెడ్డి గుణపాటి, ఏపీ సీడ్స్ చైర్మన్ సుబ్బారెడ్డి, ఆనం వెంకట రమణారెడ్డి, పారిశ్రామికవేత్త విశ్వేశ్వరరావు, ఖాదీ బోర్డు సీఈవో రాఘవనాయక్, డిప్యూటీ డైరెక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

## అంతర్జాతీయస్థాయికి

# జగన్‌రెడ్డి అవినీతి బాగోతం

- దోపిడీలో ఆయనను మించిన వ్యక్తి లేడని ఎఫ్‌బీఐ పేర్కొంది
- విద్యుత్ కొనుగోళ్లలో ఒప్పందాలు, లంచాలను సంస్థ గుర్తించింది
- న్యూయార్క్ గ్లామర్ బాయ్ చర్యలతో రాష్ట్ర ప్రజలపై పెనుభారం
- జ్యూరీ ట్రైల్ బై డిమాండ్ ప్రకారం అక్కడ ఏడాదిలో తీర్పు వస్తుంది
- అక్కడ జైలుకు భోజనం కుదరదు..బ్రెడ్ ముక్కలు తినడం నేర్చుకోండి
- చంద్రబాబుకు విజయసాయి, శ్రీకాంత్, అజేయకల్లం క్షమాపణ చెప్పాలి
- అనంతపురం సోలార్ పార్క్ పీపీఏలో అన్నింటా తక్కువ రేటుకే ఒప్పందం
- అందులో ఎక్కడ తప్పు జరిగిందో చెప్పాలి... కర పత్రికలో తప్పుడు ప్రచారం
- అక్వాకల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ ఆనం వెంకట రమణారెడ్డి



మంగళగిరి(చైతన్యరథం): అవినీతిలో జగన్‌రెడ్డికి మించిన రారాజు లేడు.. విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందం లో జగన్‌రెడ్డికి రూ.1,750 కోట్ల లంచం ముట్టినట్లు అమెరికా ఎఫ్‌బీఐ తేల్చిందని అక్వాకల్చర్ డెవలప్ మెంట్ అథారిటీ చైర్మన్ ఆనం వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో జగన్‌రెడ్డి అవినీతిని ఎండగట్టారు. ముడుపుల కోసం జగన్‌రెడ్డి రహస్య ఒప్పందాలు చేసుకున్నారని ధ్వజమెత్తారు. యునైటెడ్ స్టేట్ డిస్ట్రిక్ట్ కోర్ట్, ఈస్టర్న్ డిస్ట్రిక్ కోర్ట్ ఆఫ్ న్యూయార్క్‌లో ఫైల్ అయిన కేస్1-24సీఐపీ8080లో ఏపీ ప్రభుత్వంలో పెద్దపెద్ద బడా వ్యక్తులు, ఐఏఎస్ అధికారుల పేర్లు ఎఫ్‌బీఐ చార్జ్‌షీట్‌లో పేర్కొంది.. విద్యుత్ కొనుగోలులో అదానీ సంస్థ నుంచి జగన్‌రెడ్డికి రూ.1,750 కోట్లు లంచం ముట్టిందని అక్కడి ఎఫ్‌బీఐ తేల్చింది.. జూన్ 2020లో 90రోజుల్లో డిస్కంలతో పీపీఏ డిస్ట్రిబ్యూషన్ ఒప్పందం చేసుకోవాలని సెకీతో రాష్ట్ర ప్రభుత్వం అగ్రిమెంట్ చేసుకుంటే 18 నెలలు అయినా జగన్‌రెడ్డి ఎందుకు చేసుకోలేదు? అని ప్రశ్నించారు.

### ముడుపుల కోసమే రహస్య ఒప్పందాలు

తమ దగ్గర 9 వేల మెగావాట్ల సోలార్ పవర్ ఉంది కొనుక్కోండని రాష్ట్ర ప్రభుత్వాలను సెకీ కోరగా మా కొద్దంటే మాకొద్దు.. ఆ రేటుకు కొనలేము.. మీకు దండం పెడతామని అన్నిరాష్ట్రాల డిస్కంలు జంకాయి.. కానీ జగన్‌రెడ్డి మాత్రం మార్కెట్ రేటు కంటే ఎక్కువ రేటైనా సరే మాకు కావాలంటే మాకు కావాలని ఎగ బడ్డాడు.. ఇదే విషయాన్ని ఎఫ్‌బీఐ తేల్చింది. అన్ని రాష్ట్రాలు తమ వద్ద పవర్ కొనుగోలుకు ముందుకు రావడం లేదని ఆగస్టు 2021లో అదానీ వచ్చి జగన్ రెడ్డిని తాడేపల్లి ప్యాలెస్‌లో కలిశారు.జగన్‌రెడ్డికి లంచం డిమాండ్ చేయడంతో ఆ కంపెనీ ఒప్పుకుంది.. దాంతో తాడేపల్లి ప్యాలెస్ నుంచి ఫైళ్లు అర్ధరాత్రులు కూడా ముందుకు కదిలాయి. ఐఏఎస్ అధికారులు కూడా నిద్రపోకుండా అర్ధరాత్రి ఒంటి గంటకు అప్పటి మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి తలుపుకొట్టారు. సంతకం పెట్ట మంటే ఇందులో ఏదో లొసుగుందని గుర్తించి జాగ్రత్త పడి అయన పెట్టనని తప్పుకున్నారు. దాంతో మంత్రి ప్రమేయం లేకుండానే సెకీతో అగ్రిమెంట్ ఫైళ్లను క్యాబినెట్‌లో పెట్టి ఆమోదం తెలిపారని వివరించారు.

### ఎఫ్‌బీఐ చార్జ్‌షీట్‌లో జగన్‌రెడ్డి బాగోతం

ఒకసారి ఎఫ్‌బీఐ చార్జ్‌షీట్‌లో ఐదు పారాలు చదివితే చాలు జగన్ తన జీవితంలో అమెరికా కేసుల నుంచి బయటపడలేడు. 80వ పాయింట్‌లో 2021 ఆగస్టులో జగన్ నిర్వహించిన రహస్య భేటీ, 81వ పాయింట్‌లో 7,000 మెగావాట్ల విద్యుత్ సామర్థ్యం కొనుగోలుకు నాటి జగన్ ప్రభుత్వానికి చెల్లిస్తానన్న లంచాల వివరాలు కూడా ఆధారా లతో సహా స్పష్టంగా చెప్పడం జరిగింది. ఒకసారి 82వ పాయింట్ చూస్తే జగన్ ప్రభు త్వానికి ఇచ్చిన లంచం ఒడిశా విద్యుత్ సరఫరా ఒప్పందం కంటే పెద్దదని.. 200 మిలియన్ డాలర్లు(రూ.1,750 కోట్లు) నేరం ఉంటుందని ఎఫ్‌బీఐ నిర్ధారించింది. 83వ పాయింట్‌లో జగన్‌మోహన్‌రెడ్డి తో విద్యుత్ కంపెనీ సమావేశాలు కేవలం లంచాలు చెల్లించడం కోసమే అంతర్గతంగా జరిగాయని ఆ తర్వాతే విద్యుత్ కొనుగోలుకు అంగీక రించారని స్పష్టం చేసింది. 84వ పాయింట్‌లో ఇదే తాడేపల్లి ప్యాలెస్‌కు ముడుపులు చేరిన తర్వాతే మొదటి దశలో 7 వేల మెగావాట్ల విద్యుత్‌ను వినియోగించుకోవడానికి క్యాబినెట్‌లో జగన్ ప్రభుత్వం అంగీకరించిందని కూడా ఎఫ్‌బీఐ కుండబద్దలు కొట్టినట్లు చెప్పారు.

### జగన్‌రెడ్డి దోపిడీ ఇంటర్నేషనల్.. అజేయకల్లం క్షమాపణ చెప్పాలి

లంచం తీసుకోవడం గొప్ప కాదు.. కానీ అమెరికా కోర్టులో జగన్‌రెడ్డి పేరు రావడం గొప్పతనం. న్యూ యార్క్ గ్లామర్ బాయ్‌గా ఆయన నేడు గుర్తింపు పొందారు. ఒడిస్సాతో కుదుర్చుకున్న ఒప్పందానికి తీసుకున్న లంచం కంటే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసు కున్న లంచం ఎక్కువని ఎఫ్‌బీఐ చార్జ్‌షీట్‌లో పేర్కొంది. అవినీతిలో జగన్‌రెడ్డికి మించిన రారా జు లేడు. 200 మిలియన్ డాలర్ల లంచం ముట్టిన తర్వాత ఫైళ్లు చాలా వేగంగా కదిలా యని ఎఫ్‌బీఐ గుర్తించింది. విద్యుత్ కొనుగోలులో చంద్రబాబు కుదుర్చుకున్న పీపీఏలు తప్పని జూలై 2019లో అజేయకల్లంరెడ్డి, శ్రీకాంత్‌తో సహా మరో ఐఏఎస్ అధికారులు ప్రెస్‌మీట్ పెట్టి చంద్రబాబు తప్పు చేశాడని చెప్పారు. ఇప్పుడు ఎఫ్‌బీఐ పొందుపర్చిన చార్జ్‌షీట్‌లో జగన్‌రెడ్డి అవినీతి గురించి చదువుకుని మీరు ప్రేమించిన జగన్‌రెడ్డి దొంగ, దోపిడీదారుడు అని ఒప్పుకుని చంద్రబాబును క్షమాపణ కోరాలి. ఇక్కడ సీబీఐ, ఈడీ కేసులు 14-18 సంవత్సరాలు నడిపించినట్లు ఆ కేసును కూడా నడిపించవచ్చని అనుకోవద్దు జగన్‌రెడ్డి. జ్యూరీ ట్రైల్ బై డిమాండ్ ప్రకారం ఏడాదిలో ఈ కేసులో జడ్జిమెంట్ వస్తుంది. అది కూడా ఇక్కడిలా జడ్జీలు కాదు జడ్జిమెంట్ ఇచ్చేది.. ప్రజల్లో నుంచి కొంతమందిని ఎంచుకుని వారితో జడ్జిమెంట్ ఇప్పిస్తారు. ఏడాదిలో జగన్ బాగోతం మొత్తం బయటపడుతుంది. జగన్‌రెడ్డి, విజయసాయిరెడ్డి..ఇలా ఇందులో ఎవరెవరి ప్రమేయం ఉందో వారెవరూ తప్పించుకోలేరు. ఇక్కడిలా జైలుకు భారతిరెడ్డి క్యారేజీ తీసుకురాలేదు..కాబట్టి బ్రెడ్ ముక్కలు తినడం నేర్చుకోండి అని సూచించారు.

### మాది అంతా ఓపెన్ బుక్.. మీది సీక్రెట్ ఫైల్స్

నాడు చంద్రబాబు ఒక యూనిట్ విద్యుత్‌ను రూ.4.43కు కొన్నాడని, దొంగ అని అవినీతి పత్రిక సాక్షి అంటోంది. నాడు తెలంగాణ ఎస్టీపీఎస్ రూ.4.66కు కొనింది అంటే కేసీఆర్ కూడా దొంగేనా? మన రాష్ట్రమే కాదు ఆ రోజు భారతదేశంలో ఉన్న మార్కెట్ రేటు రూ.4.43 నుంచి రూ.4.67 వరకు వ్యత్యాసముంది. అందుకే మిగిలిన రాష్ట్రాలకంటే మనమే తక్కువ రేటుకు కొన్నాం. అనంతపురం సోలార్ పార్క్‌కు చేసిన పీపీఏలో అన్ని రాష్ట్రాలు కుదుర్చుకున్న రేటు కంటే తక్కువ రేటుకు చంద్రబాబు కుదుర్చు కున్నారు. ఇందులో ఏదో తప్పు జరిగిందని అవినీతి పత్రిక కథనాలు రాసింది. నిజం గా తప్పు జరిగుంటే మీరు ప్రభుత్వంలో ఉండి కూడా ఎందుకు విచారణ జరిపించలేదు అజేయకల్లంరెడ్డి? ఎందుకు సీబీఐ, ఎఫ్‌బీఐలు మా మీదకు రాలేదు? ఇందులో ఎక్కడ తప్పు జరిగిందో అజేయకల్లంరెడ్డి, శ్రీకాంత్‌లు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. మా హయాంలో ప్రతీ ఒప్పందాలు, జీవోలు వెబ్‌సైట్‌లో ఉండేవి. చంద్రబాబు ఎవరిని కలిసినా, ఎవరు చంద్రబాబును కలిసినా ఎందుకు కలిశారు..ఏమిటనేది అంతా ఓపెన్ బుక్. సీఎస్ నుంచి ఆఫీస్ బాయ్‌ల వరకు అందరూ మీటింగ్ వద్దే ఉండేవారు. జగన్‌రెడ్డిలా దొంగ జీవోలు, దొంగ మీటింగ్‌లు చంద్రబాబు చేయలేదు. కానీ జగన్‌రెడ్డి ఐదేళ్లలో ఎవరిని కలిసినా ఆయన, సతీమణి భారతీరెడ్డి తప్పించి ఎవరూ ఉండేవారు కారు. దీని వెనుకున్న అంతర్యమేమిటో ఎవరికి తెలియదు. వీటిన్నింటినీ ఎఫ్‌బీఐ పసి గట్టింది. కొదిరోజుల్లోనే అన్ని ఆధారాలతో కోర్టులో ఎఫ్‌బీఐ సమర్పించనుందని హెచ్చ రించారు.

### ఆదాయ వనరుగా నిలిచే కంపెనీలను తరిమేశారు

2021లో 6.4 గిగావాట్ల సోలార్ పవర్‌కు ఏపీ గ్రీన్ ఎనర్జీ కార్పొరేషన్ టెండర్‌కు పిలిచింది. అదానీ, షిర్డీసాయి, టొరెంట్ వంటి నాలుగు కంపెనీలు టెండర్ల కు వచ్చాయి. మేము కూడా టెండర్ ప్రక్రియలో పాల్గొంటామని టాటా కంపెనీ వచ్చింది.టాటా కంపెనీ ఎవరికీ ఒక్క రూపాయి కూడా లంచం ఇవ్వలేదు. వారు లంచాలుఇచ్చారంటే ప్రపంచంలో ఎవరూ నమ్మ రని జగన్‌రెడ్డి ప్రభుత్వం టెండర్లలో టాటా కంపెనీ పాల్గొనేందుకు ససేమిరా అంది. కొన్ని అభ్యంతరాలను తెలపగా ఈ టెండర్‌ను జగన్‌రెడ్డి రద్దు చేసింది. టాటా కంపెనీ పెట్టిన అభ్యంతరాలు సరైనవే అని కిందస్థాయి కోర్టు తీర్పును కూడా ఇచ్చింది. నేడు ఈ కేసు హై కోర్టులో ఉంది. మన రాష్ట్రానికి రావాల్సిన 6,400 మెగా వాట్ల సోలార్ పవర్ ప్రాజెక్టును జగన్‌రెడ్డి నాశనం చేశాడు. 2014లో 5 పీపీఏలపై చంద్రబాబు సంతకం చేశారు. కర్నూలు, అనంతపురంలో ప్లాంట్లు మొదలయ్యాయి. చంద్రబాబు విజనరీని మెచ్చి మేము వస్తామంటూ ఎన్నో సాఫ్ట్ బ్యాంకు సంస్థలు మన రాష్ట్రానికి క్యూ కట్టాయి. జగన్‌రెడ్డి సీఎం అయ్యాక కక్షగట్టి నాడు చంద్రబాబు కుదుర్చుకున్న పీపీఏలను రద్దు చేస్తామనడంతో ఆ సంస్థలన్నీ హైకోర్టుకు వెళ్లా యి. తమ కార్యకలాపాలను నిలిపేసి వెనక్కి వెళ్లిపో యాయి. ప్రపంచంలోనే నెంబర్ 1 దిగ్గజ జపాన్ సంస్థ ఎస్బీ ఎనర్జీ సాఫ్ట్ బ్యాంక్ కంపెనీని సైతం జగన్‌రెడ్డి ప్రభుత్వం వెనక్కి పంపించింది.3.11.2023న మరలా తిరిగి వచ్చేయండని ఆ కంపెనీలన్నింటికీ జగన్‌రెడ్డి లేఖలు రాశాడు. ఆ రోజే గనుక జగన్‌రెడ్డి ఆ సంస్థల ను వేధించకుండా ఆపి ఉంటే 6 వేల నుంచి 10 వేల మెగా వాట్లు మన రాష్ట్రంలో ఉండేవి. నేడు మన రాష్ట్రానికి మణిహారంగా నిలిచేవి. ఒక మెగా వాట్‌కి రూ.14 లక్షల జీఎస్టీ వచ్చేది. అందులో 50 శాతం రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చేది. జగన్‌రెడ్డి వల్ల రూ.1,260 కోట్లు నష్టం వాటిల్లింది. ప్రతీ మెగావాట్‌కు రూ.20 లక్షలు గ్రాంట్‌ను రెన్యూవబుల్ ఎనర్జీ మంత్రిత్వ శాఖ రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చేది. దాంతో రూ.1,800 కోట్లు నష్టం వాటిల్లింది. లంచమే ముఖ్యమనుకున్న జగన్ రెడ్డి వల్ల మొత్తంగా రూ.3,060కోట్లు నష్టం వచ్చిందని ధ్వజమెత్తారు.

---

### పరవాడ ప్రమాద బాధితుల

## వైద్య సాయంపై సీఎం ఆరా

అమరావతి (చైతన్య రథం): విశాఖ జిల్లా పరవాడ ఫార్మాసిటీ ఠాగూర్ లేబరేటరీలో జరిగిన ప్రమాదంలో అస్వస్థతకు గురైన సిబ్బంది ఆరోగ్య పరిస్థితిపై సీఎం చంద్రబాబు నాయుడు అధికారులతో మాట్లాడారు. హైడ్రోక్లోరిక్ యాసిడ్ లీకైన ఘటనలో ఒకరు చనిపోగా, ఇద్దరు తీవ్ర అస్వస్థతకు గురయ్యారని... వారిని క్రిటికల్ కేర్ సెంటర్లో ఉంచి చికిత్స అందిస్తున్నట్టు అధికారులు సీఎం దృష్టికి తీసుకొచ్చారు అస్వస్థతకు గురైనవారిలో ఆరుగురి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నట్టు అధికారులు వివరించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించి ప్రాణాపాయం లేకుండా చూడాలని సీఎం ఆదేశించారు. ప్రభుత్వపరంగా అన్ని రకాలుగా సాయం అందించాలని అధికారులను ఆదేశించారు. బాధితులకు అందుతున్న సాయంపై జిల్లా యంత్రాంగం, సంబంధిత మంత్రులు స్వయంగా పర్యవేక్షించాలని ముఖ్యమంత్రి సూచించారు.

## తుపానుగా మారనున్న తీవ్ర వాయుగుండం

### దక్షిణ కోస్తాకు వర్షసూచన



అమరావతి (చైతన్య రథం): దక్షిణ బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం కొనసాగుతోంది. మరో 6 గంటల్లో ఇది తుపానుగా మారే అవకాశముందని విశాఖ వాతావరణ కేంద్రం అధికారి జగన్నాథ్‌కుమార్ తెలిపారు. "నైరుతి బంగాళాఖాతంలో ఉన్న తీవ్ర వాయుగుండం బుధవారం ఉదయం చెన్నైకు దక్షిణ ఆగ్నేయ దిశలో 550 కి.మీ, పుదుచ్చేరికి 470 కి.మీలో కేంద్రీకృతమై ఉంది. రాగల 12 గంటల్లో ఉత్తర వాయువ్య దిశలో పయనించి తుపానుగా మారే అవకాశం ఉంది. రాగల రెండ్రోజులు ఉత్తర ఆగ్నేయ దిశలోనే ప్రయాణించి తమిళనాడు తీరంలో కేంద్రీకృతమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. దీని ప్రభావంతో దక్షిణ కోస్తా ప్రాంతంలో పలుచోట్ల గురువారం, శుక్రవారం మోస్తరునుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముంది. తీరప్రాంతాల్లో 35నుంచి 55కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశముంది" అని జగన్నాథ్‌కుమార్ తెలిపారు.

# వైద్య కళాశాలల్లో ఖాళీల భర్తీని వేగవంతం చేయాలి

- వైద్య విద్య బోధనలో ప్రమాణాలను పెంచాలి
- సమర్థులైన వైద్యులను సమాజానికి అందించాలి
- జాతీయస్థాయి ర్యాంకింగ్స్ సాధించేలా దృష్టిపెట్టాలి
- వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్
- నాణ్యత లేని సేవలను ఉపేక్షించేది లేదని వెల్లడి
- ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రిన్సిపాళ్లతో సమీక్ష



అమరావతి(చైతన్యరథం): ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఖాళీ పోస్టుల భర్తీ ప్రక్రియను వేగవంతం చేయాలని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఉన్నతాధికారు లను ఆదేశించారు. ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ల పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని సూచించారు. వైద్య విద్య బోధనలో ప్రమాణాలు పెంచడం ద్వారా సమర్థులైన డాక్టర్లను సమాజానికి అందించిన వారవుతారని, ప్రమాణాల విష యంలో ఏమాత్రం రాజీపడొద్దని స్పష్టం చేశారు. ప్రమాణా లను పాటించడం ద్వారా ఇక్కడ చదివిన వైద్య విద్యా ర్థులు ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచినవారవుతారని పేర్కొన్నారు. వైద్య విద్యార్థుల హాజరుశాతంపై ప్రిన్సిపాళ్లు ప్రత్యేక దృష్టిని సారించాలని సూచించారు. ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రిన్సిపాళ్లతో బుధవారం వెలగపూడి ఏపీ సచివాలయం నుంచి మంత్రి వర్చు వల్‌గా సమీక్షించారు. వైద్య కళాశాలల్లో బోధకుల హాజరు శాతం కూడా పక్కాగా ఉంటేనే సమర్థులైన వైద్యులను సమాజానికి అందించగలుగుతారని చెప్పారు. మిగతా విద్యార్థులతో వైద్య విద్యార్థులను పోల్చలేమని, మెరుగైన ఆరోగ్య సంరక్షణలో వీరు కీలకపాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. మన రాష్ట్రంలో వైద్య విద్యా ప్రమాణాలు ఏ మేరకు ఉన్నా యో అంచనావేసుకోవడం ద్వారా మనం ఏ స్థాయిలో ఉన్నామనే విషయం అవగతమవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ ఇచ్చే ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్ (నేషనల్ ఇనిస్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్) సాధించేందుకు ప్రయత్నాలను ముమ్మరం చేయాలని, ర్యాంకింగ్ పొందడం వల్ల వైద్య కళాశాలల ప్రతిష్ట మరింత పెరుగుతుందని తెలిపారు. ర్యాంకింగ్స్‌పై వైద్య కళాశాలల ప్రిన్సిపాళ్లు దృష్టిపెట్టకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ఏ బీహెచ్ అక్రిడిటేషన్ పొందేందుకు కూడా కృషి చేయాలని సూచించారు. అంతర్జాతీయ జర్నల్స్‌కు పరిశోధన సంబంధింత వ్యాసాలను పంపించాలని, పరిశోధనా విభాగాన్ని బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలో రాష్ట్రంలో 40 మెడికల్ కాలేజీలు ఉండగా, దాదాపు 6500 మంది వైద్య విద్యార్థులున్నా రని చెప్పారు. బీ క్లినికల్, నాన్ క్లినికల్ విభాగాల్లో దాదాపు 3000 మంది పీజీ విద్యా ర్థులు ఉన్నారని తెలిపారు.

### వైద్య కళాశాలల పనితీరుపై ఆరా

వైద్య విద్య కళాశాల పనితీరుపై ఆరా తీసిన మంత్రి వైద్య విద్య బోధన, ప్రజలకు అందుతున్న వైద్యసేవలపై ప్రిన్సిపాళ్లను మొత్తం 17 ప్రశ్నలు అడిగారు. వైద్య విద్యలో నాణ్యత పెంచేందుకు తక్షణం ప్రాధాన్యతా క్రమంలో చేపట్టాల్సిన ఐదు పనుల గురించి చెప్పాలని కోరారు. వైద్యులు ప్రజల జీవితాలపై ప్రత్యక్ష ప్రభావం చూపుతారని చెప్పిన మంత్రి నాణ్యత లేని వైద్యులను, వైద్యసేవలను ఉపేక్షించేదిలేదని స్పష్టం చేశారు. మన రాష్ట్రంలో వైద్య విద్య నాణ్యతపై ఎప్పుడైనా మదింపు జరిగిందా అని అడిగిన ఆయన ఆ మదింపులో కనుగొన్న విషయాలు ఏమిటని ప్రశ్నించారు. నాణ్యత మెరుగు దల కోసం ఇటీవల తీసుకున్న చర్యలపైనా ఆరా తీశారు. ఒకవేళ మన రాష్ట్రంలో వైద్య విద్యకు 1 నుంచి 10 వరకు రేటింగ్ ఇవ్వాల్సి వస్తే ఏ నెంబర్ ఇవ్వొచ్చని ప్రశ్నించారు. దక్షిణ భారతదేశంలో, దేశ వ్యాప్తంగా మనం వైద్య విద్యకు ఎలాంటి రేటింగ్ ఇవ్వొచ్చని అడిగా రు. ఆల్ ఇండియా ర్యాంకులలో అత్యుత్తమ పనితీరు కనబరుస్తున్న రాష్ట్ర మెడికల్ కాలేజీల గురించి అడిగి తెలుసుకున్నారు. అధ్యా పకుల నైపుణ్యాలు, కళాశాలల్లోని బోధన సామగ్రిని అప్‌గ్రేడ్ చేయడానికి ఏయే చర్యలు తీసుకుంటున్నా రని ప్రశ్నించారు. వైద్య వృత్తిని భారీగా డబ్బు సంపాదించే సాధనంగా చూసే బదులు నైతికత, సేవా భావాన్ని ప్రోత్సహించేలా సిలబస్ సమగ్రంగా ఉండేలా చూడాలని సూచించారు. యూనివర్శిటీ పరీక్షల గురించి అడిగారు. ఈ సమీక్షలో వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణ బాబు, డీఎంఈ నరసింహం పాల్గొన్నారు

# గిరిజనుల భూములపై కన్నబాబు అనుచరుల కన్ను

- నకిలీ పత్రాలతో ఆక్రమించి దౌర్జన్యం చేశారు
- పినిపే క్లాస్‌మేట్‌నంటూ విద్యాశాఖాధికారి దందా
- టీడీపీ కార్యకర్తలమని నేతన్ననేస్తం, పింఛన్ ఆపారు
- ఇంటిని ఆక్రమించుకున్నారని బాధితురాలి ఫిర్యాదు
- సమస్యలపై ప్రజావినతులకు పోటెత్తిన అర్జీదారులు
- వినతులు స్వీకరించిన ముస్తాక్ అహ్మద్, మాణిక్యరావు



మంగళగిరి(చైతన్యరథం): మాజీ మంత్రి కురసాల కన్నబాబు, ఎమ్మెల్సీ అనంత బాబు అండదండలతో పలువురు గిరిజనేతరులు.. గిరిజనుల భూములకు నకిలీ పత్రాలు సృష్టించి తమ భూములు ఆక్రమించారని అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి మండలం మద్దులూరుకు చెందిన పలువురు గిరిజనులు టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం జరిగిన గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు. భూములు ఆక్రమించిన అక్కిస బాలకృష్ణ, కంగల వెంకటేశ్వరరావు, కత్తుల సోమిరెడ్డి, చెదల అబ్బాయిరెడ్డిలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఏపీ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ముస్తాక్ అహ్మద్, లిడ్‌క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావులు అర్జీలు స్వీకరించి విచారించి చర్యలు చేపట్టేలా అధికారులను ఆదేశించారు.

- ముమ్మిడివరం మండల విద్యాశాఖాధికారి రమణశ్రీ నాటి వైసీపీ మంత్రి పినిపే విశ్వరూప్ తన క్లాస్‌మేట్ అని చెప్పుకుని జిల్లా విద్యా వ్యవస్థలో ఆధిపత్యం చెలాయిస్తూ అవినీతి కార్యక్రమాలకు పాల్పడ్డాడని.. అతని అవినీతిపై విచారణ చేపట్టి అతన్ని విధుల నుంచి సస్పెండ్ చేయాలని రిటైర్డ్ ఎంఈవో సత్యప్రసాద్ ఫిర్యాదు చేశారు.
- పల్నాడు జిల్లా నకరికల్లు మండలం చీమలమర్రికి చెందిన యర్రంనేని నందియ్య తన సమస్యను వివరిస్తూ పెమ్మ నరేష్ అనే వ్యక్తి మహా సిమెంట్ ఫ్యాక్టరీలో క్యాంటీన్, అక్కడ పనిచేసే వర్కర్స్‌కు బియ్యం సరఫరా కాంట్రాక్టు ఇప్పిస్తానని చెప్పి రూ.1.20 కోట్లు తీసుకుని మోసం చేశాడు..డబ్బులు తిరిగి ఇవ్వమని అడిగితే తమను చంపేస్తా మని బెదిరిస్తున్నాడు.. ఆయనపై చర్యలు తీసుకుని డబ్బులు తిరిగి వచ్చేలా చూడాలని వాపోయారు.
- తాను టీడీపీ అని చెప్పి గత ప్రభుత్వంలో నేతన్న నేస్తం రాకుండా చేశారు..93 ఏళ్ల తన అత్త పింఛన్‌ను తొలగించారు..నేతన్న నేస్తం, పింఛన్‌ను పునరుద్ధరించి తమకు సాయం చేయాలని పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం పెట్లూరివారిపాలెంకు చెందిన కత్రపు రాధాకృష్ణమూర్తి వినతిపత్రం అందజేశాడు.
- కొవ్వూరు సబ్ రిజిస్ట్రార్ వద్ద దస్తావేజు లేఖరిగా పనిచేసే దాసరి స్టాలిన్..తన తల్లి ఆస్తిని తన కుమార్తెల పేర్లపై రిజిస్ట్రేషన్, ఆన్‌లైన్ చేయిస్తానని చెప్పి తమ వద్ద రూ. 10 లక్షలు తీసుకుని మోసం చేశాడని ఏలూరుకు చెందిన బలే నరసరాజు ఫిర్యాదు చేశాడు. అతనిపై చర్యలు తీసుకోని న్యాయం చేయాలని వేడుకున్నాడు.
- నెలలో తిరిగి ఇస్తానని తమ వద్ద షేక్ సాయి అనే వ్యక్తి రూ.10 లక్షలు తీసుకుని డబ్బులు ఇవ్వకుండా బెదిరిస్తున్నాడని సత్యసాయి జిల్లా గార్లపెంట మండలానికి చెందిన చిలకల అమ్మాజీ ఫిర్యాదు చేశారు. తమ కుటుంబానికి ప్రాణహాని ఉందని.. దయచేసి ఆయనపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.
- తన భర్త చనిపోవడంతో తన కుమార్తె వద్దకు వెళ్లగా తన ఇంటిని యనపద్ద సుబ్రహ్మణ్యం అనే వ్యక్తి అక్రమంగా ఆయన తల్లి పేరుపైకి ఎక్కించుకున్నాడని అన్నమ య్య జిల్లా పుల్లంపేట మండలం తిరుమలయ్యగారిపల్లెకు చెందిన చేని లక్ష్మమ్మ ఫిర్యాదు చేసింది. దానిని రద్దు చేసి తన ఇంటిని తనకు అప్పగించాలని విజ్ఞప్తి చేశారు.
- బాపట్ల జిల్లా నిజాంపట్నం మండలం అడవులదీవి రెవెన్యూ పరిధిలో ఉన్న భూములను వాన్‌పిక్ సంస్థ తీసుకోకపోయినా అవి నిషేధిత భూముల జాబితాలో చేర్చా రు. దీంతో భూ హక్కుదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తమ భూములను నిషే ధిత భూముల నుంచి తొలగించాలని గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు.



చైతన్యరథం

# విశాఖలో విషవాయువు లీక్

- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన... ఒకరు మృతి, 9 మందికి అస్వస్థత
- ఘటనపై స్పందించిన సీఎం చంద్రబాబు... బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం




పరవాడ (చైతన్యరథం): అనకాపల్లి జిల్లా పరవాడ జవహర్ లాల్ నెహ్రూ ఫార్మాసిటీలోని మరో పరిశ్రమ నుంచి విషవాయువు లీకై కార్మికుడు మృతి చెందిన విషయం ఆలస్యంగా వెలుగు చూసింది. ఠాగూర్ ల్యాబొరేటరీస్ కంపెనీలో మంగళవారం విషవాయువు లీకై 9 మంది కార్మికులు అస్వస్థతకు గురయ్యారు. వారిని గాజువాకలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఒడిశాకు చెందిన కార్మికుడు అమిత్(22) మృతి చెందాడని, మరొకరి పరిస్థితి విషమంగా ఉందని కార్మిక సంఘాలు తెలిపాయి. మరో వైపు ఠాగూర్ ల్యాబొరేటరీస్ ప్రమాద ఘటనపై సీఎం చంద్రబాబు ఆరా తీశారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించి ప్రాణాపాయం లేకుండా చూడాలని ఆదేశించారు. ప్రభుత్వ పరంగా అన్ని రకాలుగా వారికి సాయం చేయాలన్న ముఖ్యమంత్రి... బాధితులకు అందుతున్న సాయంపై జిల్లా యంత్రాంగం, సంబంధిత మంత్రులు స్వయంగా పర్యవేక్షించాలని సూచించారు. ఠాగూర్ ల్యాబ్స్ ప్రమాదంపై దర్యాప్తు జరుగుతోందని కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు. రియాక్టర్ కమ్ రిసీవర్ ట్యాంక్ నుంచి లిక్విడ్ హెచ్సీఎల్ లీకైందని వెల్లడించారు.

తొమ్మిది మంది కార్మికులకు శ్వాస, దగ్గు సమస్యలు వచ్చాయని తెలిపారు. అస్వస్థతకు గురైన వారిని గాజువాకలోని పవన్సాయి ఆసుపత్రికి, ముగ్గురిని విశాఖ షీలానగర్లోని కిమ్స్ ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు. చికిత్స పొందుతూ అమిత్ అనే కార్మికుడు మృతి చెందాడని, మరో ఇద్దరు కార్మికులకు వెంటిలేటర్పై చికిత్స అందిస్తున్నారని పేర్కొన్నారు. ఆరుగురి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందన్నారు. ఘటనా స్థలాన్ని పరిశీలించాలని ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ను ఆదేశించామని కలెక్టర్ వివరించారు. ప్రమాద స్థలంలో సీసీ టీవీ ఫుటేజ్ సేకరిస్తున్నామన్నారు.

## రైల్వేప్రాజెక్టులను త్వరితగతిన మంజూరు చేయాలి



విజయనగరం (చైతన్యరథం): విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు బుధవారం పార్లమెంట్లో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ను కలిసి రెండు ముఖ్యమైన విషయాలు పై వినతిపత్రం అందించారు. రాజాం, పాలకొండ, సీతంపేట, కొత్తూరు, హద్దు బంగి, పర్లాకిమిడి ప్రాంతాల రైల్వే అనుసంధానం విషయమై ఈ ప్రాజెక్టు పై డీపీఆర్ తయారీకి అనుమతులు తక్షణమే ఇవ్వాలని ఎంపీ రైల్వే మంత్రిని కోరారు. రైల్వే ప్రాజెక్టు లను త్వరితగతిన మంజూరు చేయాలని కోరారు. ఒడిశా రాష్ట్రంతో అనుసంధానించుకునే విధంగా రైల్వే మార్గం ఏర్పాటుచేయడం ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు.

## ఒకరోజు ముందే పింఛన్ల పంపిణీ

రాజాం (చైతన్యరథం): ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఒక రోజు ముందే పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. సాధారణంగా ప్రతి నెలా ఒకటో తేదీన అందజేస్తారు. ఆ రోజు సెలవు అయితే ముందు రోజే ఇవ్వాలని ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు ఇచ్చింది. డిసెంబరు ఒకటో తేదీ ఆదివారం కావడంతో శనివారం పింఛన్ల పంపిణీకి అనుగుణంగా నగదును 29వ తేదీనే సిద్ధం చేసుకోవాలని ఎంపీడీవోలు, పురపాలక కమిషనర్లను ఆదేశించింది. విజయనగరం జిల్లాలో 2,76,028 మందికి రూ.115.16 కోట్లు మంజూరైంది. సచివాలయ సిబ్బంది 31 బ్యాంకు శాఖల నుంచి నగదు డ్రా చేసుకోవాలి. ఇప్పటికే బ్యాంకు ప్రబంధకులకు డబ్బులు సిద్ధం చేయాలని అధికారులు సమాచారం ఇచ్చారు. ప్రతి నెలా పంపిణీలో జిల్లా ప్రథమ స్థానంలో నిలుస్తోంది.

## ఏపీఎస్ఆర్డీసీ చైర్మన్గా ప్రగడ బాధ్యతలు స్వీకరణ

విశాఖపట్నం (చైతన్యరథం): రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ (ఏపీఎస్ఆర్డీసీ) చైర్మన్గా ప్రగడ నాగేశ్వరరావు మంగళవారం విజయవాడలోని కార్పొరేషన్ కార్యాలయంలో ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధనరెడ్డి, ఎమ్మెల్యే సుందరపు విజయ్కుమార్, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్యబాబు, అర్బన్ ఫైనాన్స్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీజీ కుమార్, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, మాజీ ఎమ్మెల్సీలు పప్పల చలపతిరావు, బుద్ద నాగజగదీశ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి



పరమేశ్వరావు, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ లాలం భవాని, తదితరులు హాజరై ప్రగడకు శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు.

## నేడు పాడేరులో మెగా ఉద్యోగ మేళా

పాడేరు (చైతన్యరథం): పాడేరు డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఈనెల 28న ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కార్యాలయం, సీడాప్ సంయుక్తంగా మెగా ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి డాక్టర్ రోహిణి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 3 గంటల వరకు మేళా జరుగుతుందన్నారు. నవతా ట్రాన్స్పోర్ట్, అపోలో ఫార్మసీ, రుద్ర కార్పొరేట్ సర్వీసెస్, మదర్ అండ్ ఫాదర్ హెూం కేర్ సర్వీసెస్ కంపెనీలు హాజరు కానున్నాయన్నారు. 18 సంవత్సరాల నుంచి 40 సంవత్సరాల లోపు పదో తరగతి, ఇంటర్ పూర్తిచేసిన యువతీ, యువకులు ఇంటర్వ్యూకు హాజరు కావాలన్నారు. పాన్, ఆధార్ కార్డులతోపాటు విద్యార్హత ధ్రువపత్రాలు అభ్యర్థి తమ వెంట తీసుకురావాలన్నారు. నెలకు రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకూ వేతనం ఇవ్వనున్నట్లు చెప్పారు.




## అవినీతి కొండ జీవీఎంసీ జోన్ - 2 కమిషనర్

జీవీఎంసీ జోన్-2 కమిషనర్గా పనిచేస్తున్న పొందూరు సింహాచలం ఆదాయానికి మించి ఆస్తులు కూడగట్టారనే అభియోగంపై ఏసీబీ అధికారులు కేసు నమోదుచేసి, అరెస్టు చేశారు. అంతకుముందు సింహాచలం నివాసంతోపాటు మధురవాడలోని జోనల్ కార్యాలయం, శ్రీకాకుళం, హైదరాబాద్‌లలోని బంధువుల ఇళ్లలో సోదాలు నిర్వహించి రూ.కోట్ల విలువైన ఆస్తులకు సంబంధించిన డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. సింహాచలం పనితీరు మొదటి నుంచి వివాదాస్పదంగా ఉండేదని జీవీఎంసీ అధికారులు కొందరు చెబుతున్నారు.

## ఎంపీ కలిశెట్టిని అభినందించిన ఏపీ స్పీకర్, డిప్యూటీ స్పీకర్



విజయగనం (చైతన్యరథం): దిల్లీలో రోజురోజుకీ పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించేందుకు సైకిల్ పై ప్రతి రోజూ పార్లమెంట్‌కు వెళ్తున్న ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడుని అభినందించించారు. కాలుష్యాన్ని తగ్గించడానికి అప్పలనాయుడు చేస్తున్న ఈ ప్రయత్నం సామాన్య ప్రజలకు మాత్రమే కాకుండా, ఇతర ప్రజా ప్రతినిధులకు, పౌరులకు స్ఫూర్తి గా నిలుస్తుందని, ఇది మనకు ప్రకృతి పర్యావరణం పట్ల ఉన్న బాధ్యతను గుర్తు చేస్తుందని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు అన్నారు.

## విశాఖలో విదేశీ బల్లులు స్వాధీనం



విశాఖపట్నం (చైతన్యరథం): అక్రమంగా తరలిస్తున్న విదేశీ బల్లులను విశాఖ విమానాశ్రయంలో కస్టమ్స్, డీఆర్ఐ అధికారులు పట్టుకున్నారు. నీలిరంగు నాలుక కలిగిన బల్లులు 3, వెస్టర్న్ బల్లులు మూడింటిని స్వాధీనం చేసుకున్నారు. థాయ్లాండ్ నుంచి భారత్కు అక్రమంగా వీటిని తీసుకొచ్చినట్టు అధికారులు గుర్తించారు. డీఆర్ఐ, అటవీశాఖ అధికారులు సంయుక్తంగా నిర్వహించిన సోదాల్లో వీటిని గుర్తించారు. స్వాధీనం చేసుకున్న బల్లులను డీఆర్ఐ అధికారులు ఎయిర్ పోర్టు పోలీసులకు అప్పగించారు.

## పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలి

అచ్యుతాపురం (చైతన్యరథం): రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన ప్రగడ నాగేశ్వరరావు, మాజీ ఎంపీ పప్పల చలపతిరావు మంగళవారం రాత్రి సీఎం చంద్రబాబునాయుడును ఉండవల్లిలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రస్థాయి పదవిని అందించిన చంద్రబాబుకు ప్రగడ కృతజ్ఞతలు తెలపగా, ఐదేళ్లు కష్టపడి పార్టీకోసం పనిచేసిన ప్రగడకు పదవి ఇవ్వడంపై మాజీ ఎంపీ పప్పల చలపతిరావు సీఎంకు ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గంలో తెదేపా కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీ అభివృద్ధికి కృషిచేయాలని చంద్రబాబు ఇద్దరు నాయకులకు సూచించారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రభుత్వానికి, పార్టీకి మంచిపేరు తీసుకురావడానికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని ప్రగడ పేర్కొన్నారు.



## విశాఖలో 20 కేజీల గంజాయి పట్టివేత

గోపాలపట్నం (చైతన్యరథం): విశాఖ ఏజెన్సీ ప్రాంతం నుంచి గంజాయిని కొనుగోలు చేసుకుని కేరళ లో అమ్మడానికీ అక్రమ రవాణా చేస్తూ ఉత్తర సింహాచలం రైల్వే క్వార్టర్స్ గంజయితో పట్టుబడ్డా కేరళ రాష్ట్రంకు చెందిన నలుగురు వ్యక్తులను అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి మొత్తం 20 కేజీలు గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గంజాయి అక్రమ రవాణాకు కమ్యూనికేషన్‌కు ఉపయోగించిన 4 సెల్ ఫోన్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. నలుగురిపై అస్తులపై కూడా విచారణ చేపడతాం పోలీసులు తెలిపారు.

చైతన్యరథం

# జోన్ - 3

(మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు, బాపట్ల, నరసరావుపేట)

## ఐ.ఎఫ్.ఎస్ 74వ ర్యాంక్ సాధించిన తుమ్మల కృష్ణచైతన్యకు సీఎం అభినందనలు



గన్నవరం (చైతన్యరథం): కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం, రంగన్నగూడెం గ్రామానికి చెందిన యువ ఇంజనీర్ తుమ్మల కృష్ణచైతన్య 2023 యు.పి.పి.ఎస్.సి నిర్వహించిన జాతీయ స్థాయి సివిల్ పరీక్షలో 74వ ర్యాంక్ సాధించారు. కృష్ణచైతన్య ఐ.ఏ.ఎస్ సివిల్ పరీక్షలో ప్రిపరేషన్‌లో భాగంగా 2018లో ఏ.పి.పి.ఎస్.సి గ్రూప్-2లో మంచి ర్యాంక్ సాధించి ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయం పరిశ్రమశాఖలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్‌గా పనిచేస్తూ ఐ.ఎఫ్.ఎస్‌కు ఎంపిక అయ్యారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తుమ్మల కృష్ణచైతన్యను సచివాలయంలోని తన ఛాంబర్‌కు పిలువుంచుకుని భుజంతట్టి అభినందనలు తెలియజేశారు. వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన తాను తల్లిదండ్రులు, రంగన్నగూడెం గ్రామస్థుల ఇచ్చిన ప్రోత్సహంతో 2016 నుంచి సివిల్స్ పోటీ పరీక్షలకు సన్నద్ధమౌతూ 4వ ప్రయత్నంగా ఐ.ఎఫ్.ఎస్.ఇ - 2023 పరీక్ష రాసి విజయం సాధించడం జరిగిందని తుమ్మల కృష్ణ చైతన్య చంద్రబాబుకు వివరించారు.

## స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు అధ్యయనం

- ఎన్.ఎస్.ఐ.సి ప్రధాన కార్యాలయంను సందర్శన
- విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గంలో ఎమ్.ఎస్.ఎమ్.ఈ శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరిన ఎంపి కేశినేని శివనాథ్



ఢిల్లీ (విజయవాడ): ఎన్టీఆర్ జిల్లాలోని రూరల్, అర్బన్ ప్రాంతాల్లోని యువతీ, యువకులు, నిరుద్యోగులకి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ ఢిల్లీలోని ఒఖ్లా ఇండస్ట్రియల్ ఏరియాలో గల ఎన్.ఎస్.ఐ.సి (నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్) ప్రధాన కార్యాలయాన్ని ఎమ్.ఎస్.ఎమ్.ఈ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రవి ఆధ్వర్యంలో బుధవారం సందర్శించారు. ఎమ్.ఎస్.ఎమ్.ఈ (సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలు) కింద వున్న పథకాలు, ఎన్.ఎస్.ఐ.సి టెక్నికల్ సర్వీస్ సెంటర్‌లో నేర్పించే కోర్సులు, అందించే శిక్షణ కార్యక్రమ వివరాలు స్వయంగా తెలుసుకున్నారు. విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గంలో ఎక్కడెక్కడ ఎమ్.ఎస్.ఎమ్.ఈ శిక్షణా కేంద్రాలు పెట్టడానికి అవకాశం వుంటుందో విచ్చేసి పరిశీలించవల్సిందిగా ఎమ్.ఎస్.ఎమ్.ఈ అధికారులను కోరారు. ఇలాంటి శిక్షణ కేంద్రాలు పెడితే జిల్లాలోని నిరుద్యోగులు స్వయం ఉపాధి శిక్షణ తీసుకుని ఎంటర్ ప్రెన్యూర్ గా మారటానికి అవకాశం వుంటుందన్నారు. అక్కడ పెట్టే ఎమ్.ఎస్.ఎమ్.ఈ శిక్షణా కేంద్రాలకు అవసరమైన సహాయ సహకారాలన్నీ తను అందిస్తానని హామీ ఇచ్చారు. ఎంపి కేశినేని శివనాథ్ ఎన్.ఎస్.ఐ.సి టెక్నికల్ సర్వీస్ సెంటర్ మొత్తం స్వయంగా పరిశీలించి అక్కడ యువత, మహిళలు ఏ విభాగాల్లో ట్రైనింగ్ తీసుకుంటున్నారనే విషయాలు అధ్యయనం చేశారు. అలాగే శిక్షణ తీసుకున్న తర్వాత వారు తీసుకున్న శిక్షణకి సంబంధించి ఉపాధి అవకాశాలు ఏ విధంగా వుంటాయనే విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్.ఎస్.ఐ.సి అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్‌లో శిక్షణ అందించే ఇండస్ట్రియల్ ఆటోమేషన్ మరియు మెకాట్రానిక్స్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ - విజన్ ఇన్‌స్పెక్షన్, పిక్ అండ్ ప్లేస్, ఆగ్మెంటెడ్ రియాలిటీ / వెర్చువల్ రియాలిటీ / మిక్స్‌డ్ రియాలిటీ, రీన్యూబుల్ ఎనర్జీ (సోలార్ ఆధారిత టెక్నాలజీలు), సైబర్ సెక్యూరిటీ సైబర్ ఫోరెన్సిక్స్, యున్మాన్డ్ ఎరియల్ వెహికల్ (డ్రోన్) ద్వారా సర్వేలెన్స్, అర్డునో ఆధారిత ఎంబెడెడ్ సిస్టమ్ (స్మార్ట్ డివైసెస్, ఐఓటీ), కోఆర్డినేట్ మీజరింగ్ మెషీన్, హీట్‌ఇంగ్, వెటంటిలేషన్ అండ్ ఎయిర్-కండిషనింగ్, కంప్యూటర్ న్యుమరికల్ కంట్రోల్డ్ మెషీన్, కోట్‌లిన్/పైథాన్ ప్రోగ్రామింగ్ ఆండ్రాయిడ్ యాప్‌లు, ఇంటీరియర్ అండ్ ఆర్కిటెక్చర్ డిజైన్ మరియు 3-డి ప్రింటింగ్ వంటి విభాగాల గురించి తెలుసుకున్నారు. ముఖ్యంగా విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గంలో రూరల్, అర్బన్ ప్రాంతాలకు స్వయం ఉపాధి కల్పించేందుకు ఏ విభాగాల వల్ల ఎక్కువ మందికి స్వయం ఉపాధి అవకాశాలు లభిస్తాయనే అంశంపై ఎంపి కేశినేని శివనాథ్ ఎక్కువ దృష్టి పెట్టారు.

## కేకే చౌదరి ప్రమాణ స్వీకారానికి హాజరైన మంత్రి గొట్టిపాటి



విజయవాడ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ఖాదీ, గ్రామీణ పరిశ్రమల బోర్డు చైర్మన్‌గా కే.కే చౌదరి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ హాజరయ్యారు. చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన కేకే చౌదరికి శుభాకాంక్షలు తెలిపి మంత్రి గొట్టిపాటి రవికుమార్ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ... ప్రజలందరూ మా వెనుక ఉండబట్టే ఈ పదవులు మాకు వచ్చాయన్నారు. రాబోయే కాలంలో టైలరింగ్‌లో శిక్షణ ఇవ్వడంతో పాటు వారు జీవితాల్లో స్థిరపడే విధంగా కుట్టు మిషన్లు ఇచ్చి మహిళలను ఆదుకుంటామన్నారు. దీని ద్వారా వారు ఉపాధి అవకాశాలు పొందుతారన్నారు. కేకే చౌదరి కు వచ్చిన పదవి ద్వారా 10 మందికి ఉపయోగపడే విధంగా పనిచేస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు.

## ప్రతి ఒక్కరూ సమర్థవంతంగా పనిచేయాలి : తంగిరాల సౌమ్య

నందిగామ (చైతన్యరథం): నందిగామ పట్టణం కాకాని నగర్ ప్రభుత్వ విప్ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య కార్యాలయం నందు స్త్రీ శిశు సంక్షేమ శాఖలో నూతనముగా నియమితులైన అంగన్వాడి టీచర్లు (కార్యకర్తలు) మరియు హెల్పర్ల (సహాయకులు) లకు నియామక పత్రాలను కూటమినేతలు మరియు అధికారులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ విప్, శాసనసభ్యులు తంగిరాల సౌమ్య అందజేశారు. కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చే విధంగా వారి విధులను సక్రమంగా నిర్వహించాలని ఏమరపాటుతో లేకుండా జాగూరకతతో వ్యవహరించాలని సూచించారు.



## సౌత్ ఇండియా పవర్ లిఫ్టింగ్ విజేతను అభినందించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట (చైతన్యరథం): పట్టణం, చెరువు బజారునకు చెందిన ముద్దా తిరపతమ్మ ఈనెల (నవంబర్) 21 నుండి 24 వరకు తమిళనాడు రాష్ట్రంలో శేలంలో జరిగిన సౌత్ ఇండియా పవర్ లిఫ్టింగ్ పోటీలలో 63 కేజీల జూనియర్స్ విభాగంలో ప్రథమ స్థానం గోల్డ్ మెడల్ సాధించారు. ఓవరాల్‌గా స్ట్రాంగ్ ఉమెన్‌గా నిలిచారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్యని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాతయ్య తిరుపతమ్మను అభినందించారు. ఈ సందర్భంగా తిరుపతమ్మ మాట్లాడుతూ... వివిధ టోర్నమెంట్లకు పాల్గొనడానికి అన్ని విధాల, ఆర్థికంగా సహాయ సహకారాలు అందిస్తున్నటువంటి ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్యకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాకల్లూరి వెంకటేశ్వర్లు, గుడిసె నాగేశ్వరరావు,గాలం శ్రీను,చిలుకూరి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

CHIEF MINISTER'S RELIEF FUND

భట్టిప్రోలు (చైతన్యరథం): మండల పరిధిలో ముగ్గురికి గుంటూరు క్యాంపు కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందించారు. పల్లెకోన గ్రామం నుంచి జి సుధీర్ బాబు, పరిస మౌనిక, పెదపూడి గ్రామానికి చెందిన నీల కృపావతి, ఓలేరు గ్రామం నుంచి పద్దమూడి నాగమణి అనారోగ్యములకు గురికావడంతో మెరుగైన చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు మంజూరైన రూ.1.47 లక్షలకు సంబంధించిన చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు అందించారు.

## అమెరికాలో తెలుగు వారి పరువు తీసిన జగన్

- వైసీపీ పాలనలో తెలుగు ప్రజలపై రూ.2 లక్షల కోట్ల భారం
- 3వ డివిజన్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గద్దె



గుంటూరు (చైతన్యరథం): మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అమెరికాలో ఆంధ్రప్రదేశ్ పరువును తీశాడని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. అదానీ అమెరికాలో తీసుకున్న రుణంలో నుంచి రూ.1750 వేల కోట్లను జగన్‌కు లంచం ఇచ్చినట్లుగా అమెరికా ఏజెన్సీల దర్యాప్తులో తేలిందన్నారు. తెలుగు ప్రజల పరువును అమెరికాలో జగన్‌మోహన్‌రెడ్డి నిలువునా తీసేశారని ఆందోళన వ్యక్తం చేశారు.

తూర్పు నియోజకవర్గ పరిధిలోని 3వ డివిజన్ రామచంద్రనగర్ కెనరా బ్యాంక్ ఎదురుగా ఉన్న రోడ్డు పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం బుధవారం ఉదయం జరిగింది. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ హాజరై భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. అనంతరం స్థానికులను అడిగి అక్కడి సమస్యల గురించి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అమెరికా చరిత్రలోకి ఎక్కాడని అన్నారు. అదాని అమెరికాలో పది వేల కోట్లు రుణం తీసుకుని అందులో వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి రూ.1750 వేల కోట్లు లంచం ఇచ్చారని అమెరికా దర్యాప్తు సంస్థలు అక్కడి కోర్టుల్లో ఛార్జిషీటు దాఖలు చేశాయని వెల్లడించారు. అమెరికాలోని బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుని ఆంధ్రాలో లంచాలు ఇచ్చి ఇక్కడి బ్యాంకులు దీవాళా తీసే విధంగా వ్యవహరిస్తున్నారని ఆదాని-జగన్‌మోహన్‌రెడ్డి ఉదంతం ఉందని అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి రూ.1750 వేల కోట్లకు కక్కుర్తి పడితే ఆంధ్ర రాష్ట్రంలోని ప్రజలకు రూ.2 లక్షల కోట్ల భారం పడిందన్నారు. ఈ భారం ప్రజలే తీర్చాలని గుర్తు చేశారు. వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అసమర్థత, అవినీతి పాలన వల్లనే ప్రజలపై ఇంత భారం పడిందన్నారు. ఇలాంటి వ్యవహారాల వల్ల పేదలు మరింత పేదలుగా మారిపోతున్నారన్నారు. తెలుగు వారికి ఈ సంఘటన తీవ్రమైన అవమానకరమని అన్నారు. ఇలాంటి సంఘటనలను నిశితంగా పరిశీలించి వాస్తవాలను గ్రహించాలన్నారు. అగ్ర రాజ్యమైన అమెరికాలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ముఖ్యమంత్రి లంచం తీసుకున్నాడంటే అది తెలుగు వారికి చాలా అవమానకమైన విషయమని పేర్కొన్నారు. రాష్ట్రంలో నిధుల సమస్య ఉన్నా సంక్షేమ పథకాలను అమలు చేయడానికి ఏమాత్రం వెనుకాడనని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పష్టంగా చెబుతున్నారని అన్నారు.

## కార్యకర్త కుటుంబానికి టీడీపీ నేత సాయం



పెనుకొండ (చైతన్యరథం): రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన టీడీపీ కార్యకర్త కుటుంబానికి టీడీపీ సీనియర్ నేత వేంకటేశ్వరరావు పది వేలరూపాయల తక్షణ సాయం అందించడమే గాక పుట్టెడు విషాదంలో మునిగిపోయిన ఆ కుటుంబ సభ్యులను ఓదార్చారు. సత్య సాయి జిల్లా పెనుకొండ మండలం శెట్టిపల్లి గ్రామానికి చెందిన దిగువింటి పోతన్న క్రిష్టప్ప కుమారుడు తెదేపా కార్యకర్త కుళ్లాయప్ప బుధవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఉదయం గోరంట్ల దగ్గర ఉన్న కియా అనుబంధ సంస్థలో డ్యూటీకి వెళ్తుండగా పుట్టపర్తి మండలం నిడిమామిడి గ్రామం సమీపంలో ఈ సంఘటన జరిగింది. మృత దేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం పెనుకొండ ప్రభుత్వ హాస్పిటల్‌కు చేర్చారు ఈ విషయం తెలుసుకొనే పెనుకొండ హాస్పిటల్‌కి వెళ్లి కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. భౌతిక కాయనికి పూలమాల వేసి నివాళులు అర్పించాని, అనంతరం కుటుంబ సభ్యులకు ఓదార్పుగా తక్షణ సాయం క్రింద పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.

## లాభాల బాటలోకి ఆర్టీసీ

**- ఉద్యోగులు, కార్మికులు కలిసి కట్టుగా కృషి చేయాలి**



తిరుపతి, (చైతన్యరథం): ఆర్టీసీని లాభాల బాటలోకి మళ్లించడానికి కార్మికలు, ఉద్యోగులు సమష్టిగా కృషి చేయాలని కొత్త చైర్మన్ కొనకళ్ల నారాయణ పిలుపు నిచ్చారు. బుధవారం ఆయన అలిపిరి డిపోను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఉద్యోగులు, కార్మిలను ఉద్దేశించి మాట్లాడారు. వారి నుండి సూచనలు, సలహాలు స్వీకరించారు. కార్యక్రమంలో అధికారులు, వేముల కృష్ణ రావు తదితరులు పాల్గొన్నారు.

## పొదుపు సంఘాల సృష్టికర్త చంద్రబాబు

**- మెప్మా బజారును పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్‌రెడ్డి**



ఎమ్మిగనూరు, (చైతన్యరథం): పొదుపు సంఘాల (మెప్మా) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెప్మా బజారును ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డి పరిశీలించారు. పొదుపు సంఘాల మహిళలు తయారు చేసిన వస్తువులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ పొదుపు సంఘాల సృష్టికర్త సీఎం నారా చంద్రబాబు నాయుడు అని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షల వరకు రుణాలు పెంచి మహిళలకు ఆర్థికంగా వెసులుబాటు కల్పించారన్నారు. త్వరలోనే ఎమ్మిగనూరులో మెప్మా బజార్‌తో పాటు మెప్మా సూపర్ మార్కెట్‌ను ఏర్పాటు చేసే విధంగా కార్యాచరణ చేపడతామని తెలిపారు. పొదుపు సంఘం మహిళలు చేస్తున్న వస్తువులను ప్రోత్సహించేందుకు కృషి చేస్తామన్నారు. మహిళలు చేతుల ద్వారా తయారు చేసే వస్తువులను మెప్మా బజార్లో అందుబాటులోకి తెచ్చారని వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, మెప్మా సిబ్బంది జయవర్ధన్, పొదుపు సంఘాల మహిళలు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# 1.8 కోట్లతో ఆర్టీసీ కొత్త కార్యాలయం

**- ప్రారంభానికి సిద్ధమవుతున్న భవనాలు**

అనంతపురం, (చైతన్యరథం) : కోటి 80లక్షలతో నూతన ఆర్టీసీ ఆర్‌ఎం కార్యాలయం నిర్మాణానికి శ్రీకారం చుట్టి ప్రారంభానికి సిద్ధం చేశామని ఎమ్మెల్యే దగ్గుపాటి, రీజనల్ చైర్మన్ పూల నాగరాజు వెల్లడించారు. బుధవారం ఆర్టీసీ బస్టాండ్‌లో భవనాలను పరిశీలించారు. పెచ్చులూడుతున్న భవనాలను పరీక్షించారు. బస్టాండ్ ఆవరణలో వర్షపు నీరు నిలువ ఉండటంపై ఎమ్మెల్యే దగ్గుపాటి ఆరా తీశారు. అనంతరం అధికారులతో ఎమ్మెల్యే, చైర్మన్ సమావేశం జరిగింది. త్వరలోనే ఆర్‌ఎం కార్యాలయం నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని వెల్లడించడం సంతోషదాయకమన్నారు. ప్రయాణీకులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు.



# టీడీపీకి వెన్నూ దన్నూ కార్యకర్తలే!

**కార్యకర్తల సంక్షేమమే పార్టీ ధ్యేయం - శ్రీశైలం ఎమ్మెల్యే రాజశేఖర రెడ్డి**





ఆత్మకూరు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీకి వెన్నూ దన్నూ కార్తకర్తలేనని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరు పట్టణంలో తెలుగుదేశం పార్టీ శ్రీశైలం నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ముఖ్య నాయకులు, క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇంచార్జిలు, బూత్ కన్వీనర్లు, అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు. క్షేత స్థాయిలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించి, అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని పిలుపునిచ్చారు. పార్టీ సభ్యత్వ తీసుకుంటే వారికి కలిగే ప్రయోజనాలను వివరించి చెప్పాలన్నారు. వంద రూపాయల చెల్లించి సభ్యత్వం తీసుకుంటే ఐదు లక్షల రూపాయల ప్రమాద బీమా కుటుంబ సభ్యులను ఆదుకుంటుందన్నారు. కార్యకర్తలందరి కృషి వల్లే రెండవ సారి ఎమ్మెల్యేగా గెలుపొందానన్నారు. కార్తకర్తల సంక్షేమం, అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానన్నారు. ఐదేళ్లలో వైసీపీ చేయలేని అభివృద్ధి పనులను ఐదు నెలల్లోనే ఎన్డీయే కూటమి ప్రభుత్వం చేసి చూపిస్తోందని అన్నారు. శ్రీశైలం నియోజకవర్గంలో ఐదేళ్లలో విచ్చలవిడిగా అక్రమాలకు పాల్పడిన వైసీపీ నాయకులు మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ప్రోద్బలంతో తుపాకీ సంస్కృతికి తెర తీశారన్నారు. ఇందుకు ఉదాహరణే సున్నిపెంటకు చెందిన వైసీపీ నాయకుడు పట్టి వెంకట రెడ్డి అరెస్టు, అక్రమ ఆయుధాల పట్టివేత అని అన్నారు. తుపాకీలతో శ్రేణులను భయపెట్టలేరన్నారు. చిన్నప్పుడే బాంబ్‌లతో ఆడుకున్న చరిత్ర మాది అన్నారు. అక్రమాలు చేసిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు.

# అక్రమ డెప్యుటేషన్లలో టీచర్లు

**- చట్టుబండల్లో చిన్నారుల చదువులు**

**- సీమ విద్యార్థి జేఏసీ ఆవేదన**



నంద్యాల, (చైతన్యరథం): సమగ్ర శిక్ష జిల్లా విద్యాశాఖ కార్యాలయంతో పాటు, వివిధ శాఖలలో వైసీపీ ప్రభుత్వ హయంలో ప్రభుత్వ పాఠశాలల నుండి డిప్యూటేషన్ పొందిన టీచర్లను తిరిగి పాఠశాలలకు పంపాలని రాయలసీమ విద్యార్థి జేఏసీ చైర్మన్ కోనేటి వెంకటేశ్వర్లు కోరారు. స్థానిక కర్నూలు నగరంలో జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్‌పాల్‌కి రాయలసీమ విద్యార్థి జెఎసి నేతలు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి జేఏసీ చైర్మన్ కోనేటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలో టీచర్ల ఖాళీల సంఖ్య ఎక్కువగా ఉండటం మూలంగా ఇప్పటికే పాఠశాల విద్య కుంటుపడిందన్నారు. బోధించే ఉపాధ్యాయులు లేక విద్యార్థుల చదువులు అగమ్య గోచరంగా ఉన్నాయన్నారన్నారు. వార్షిక పరీక్షలు మరీ ముఖ్యంగా 10వ తరగతి పరీక్షలు దగ్గర పడుతున్న తరుణంలో ఉపాధ్యాయుల అక్రమ డిప్యూటేషన్లు రద్దు చేసి, పాఠశాలలకు తిరిగి పంపి తద్వారా మెరుగైన ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలని కోరారు. అలాగే సమగ్ర శిక్ష జిల్లా కార్యాలయంలో కొంత మంది ఉద్యోగులు అక్రమ మార్గంలో డిప్యూటేషన్ ద్వారా పని చేస్తున్నారన్నారు. వారి డిప్యూటేషన్లు తక్షణమే రద్దు చేసి కొత్త నోటిఫికేష్ ద్వారా సమగ్ర శిక్ష ఖాళీలను భర్తీ చేయాలని జిల్లా విద్యాశాఖను కోరారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ విద్యార్థి జేఏసీ నేతలు దత్తు యాదవ్, షఫీవుల్లా, కిరణ్ కుమార్, నారాయణ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటలు.. ఓటమిని, కష్టాన్ని భరించే ఆయుధాలు

**- ఎస్పీ వి విద్యాసాగర్ నాయుడు**

రాయచోటి : ఆటలు ఓటమిని, కష్టాన్ని భరించే శక్తిని ఇస్తాయని ఎస్పీ వి విద్యా సాగర్ నాయుడు పేర్కొన్నారు. ఇరవై నాలుగ్గంటలూ విధి నిర్వహణలో ఉండే పోలీస్ సిబ్బందికి క్రీడలు మానసిక ఉల్లాసం కలిగించడంతోపాటు వారిలో ఉన్న క్రీడాప్రతిభకు గుర్తింపు వస్తుందన్నారు. అన్నమయ్య జిల్లా పోలీస్ పోలీస్ పరేడ్ మైదానంలో జిల్లా వార్షిక పోలీస్ స్పోర్ట్స్ & గేమ్స్ మీట్ పోటీలు-2024ను ప్రారంభించారు. డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ ఫ్లాగ్‌ను ఎగురవేసి, స్టేట్ మీట్‌లో డెకాత్లాన్ 10 ఈవెంట్లలో వరుసగా మూడు సంవత్సరాలు గోల్డ్ మెడల్ సాధించిన, హెడ్ కానిస్టేబుల్ చెన్నయ్య , రాష్ట్ర అథ్లెటిక్స్‌లో నాలుగు గోల్డ్ మెడల్స్ సాధించిన, ఉమెన్ పిసి, 1836 పి. శశికళ, ఎస్పీకి క్రీడా జ్యోతిని అందించగా ఎస్పీ వెలిగించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ సిబ్బందిలో క్రీడా ప్రతిభను వెలికితీయడానికి 'పోలీస్ స్పోర్ట్స్ మీట్' ఎంతో దోహదపడుతుందని అన్నారు.





జిల్లా స్థాయి స్పోర్ట్స్ మీట్‌లో ప్రతిభ చూపిన వారిని రాష్ట్ర పోలీస్ మీట్‌కు పంపిస్తామన్నారు. పిల్లల్ని కూడా గేమ్స్ ఎక్కువగా ఆడించాలని దాని ద్వారా వారు మానసికంగా, శారీరకంగా దృఢంగా అవుతారని అన్నారు. జిల్లాల పునర్విభజన తర్వాత మొట్ట మొదటి సారిగా అన్నమయ్య జిల్లాలో పోలీసు స్పోర్ట్స్ మీట్ తన చేతుల మీదుగా ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు.



# వాళ్లెలా అంటే అలా!

- మోదీ, అమిత్ షాలదే ఫైనల్ డెసిషన్
- సీఎం ఎంపికపై కొనసాగుతున్న సందిగ్ధం
- ఆపద్ధర్మ సీఎం ఏక్‌నాథ్ షిండే వ్యాఖ్య
- తెరపైకి శ్రీకాంత్ షిండే పేరు..

– ఆసక్తికరంగా మహారాష్ట్ర రాజకీయం



మహారాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రి ఎవరనే దానిపై సందిగ్ధత కొనసాగుతున్న వేళ.. తాజా పరిణామాలపై ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే స్పందించారు. సీఎం ఎంపిక, ప్రభుత్వ ఏర్పాటు విషయంలో ప్రధాని మోదీ, అమిత్ షాలతే తుది నిర్ణయమని, వారు తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉంటామన్నారు. మహాయుతికి చరిత్రాత్మక విజయాన్ని కట్టబెట్టిన మహారాష్ట్ర ఓటర్లకు మరోసారి ధన్యవాదాలు తెలిపిన ఆయన.. తన దృష్టిలో సీఎం అంటే కామన్ మ్యాన్ అని అన్నారు.

"మహాయుతికి చరిత్రాత్మక విజయాన్ని కట్టబెట్టిన మహారాష్ట్ర ఓటర్లకు మరోసారి ధన్యవాదాలు. ఎన్నికల సమయంలో తెల్లవార్లు పనిచేశా.. రోజుకు రెండు మూడు గంటలు మాత్రమే నిద్రపోయా. ఒక కార్యకర్తలా చెప్పులరిగేలా తిరిగా.. నా దృష్టిలో సీఎం అంటే కామన్ మ్యాన్. సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చాను.. కష్టాలన్నీ తెలుసు. మహిళలు, రైతులు ఇలా అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పథకాలు తీసుకొచ్చాం. సీఎంగా ఎటువంటి అసంతృప్తి లేదు. ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రధాని మోదీ, కేంద్రమంత్రి అమిత్ షాలు అండగా నిలిచారు. తాజా పరిణామాలపై వారితో ఫోన్లో మాట్లాడా. సీఎం ఎంపిక విషయంలో వారు తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉంటానని తెలిపాను" అని ఏక్‌నాథ్ షిండే పేర్కొన్నారు.

మరోవైపు మహాయుతిలో ఏకాభిప్రాయం కుదరలేదని వస్తోన్న వార్తలపై ఫడ్నవీస్ కూడా స్పందించారు. సీఎం పదవిపై మహాయుతి కూటమిలో ఇంకా నిర్ణయం జరగలేదని, అయినప్పటికీ మూడు పార్టీలు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాయన్నారు. ఈ నేపథ్యంలోనే ఏక్‌నాథ్ షిండే, ఫడ్నవీస్, అజిత పవార్లు ఢిల్లీకి రావాలని భాజపా అధిష్ఠానం నుంచి పిలుపువచ్చినట్లు సమాచారం. అమిత్ షాతో భేటీ అనంతరం సీఎం పదవి, ప్రభుత్వ ఏర్పాటుపై ఓ క్లారిటీ వచ్చే అవకాశముందని తెలుస్తోంది.

### తెరపైకి శ్రీకాంత్ షిండే పేరు..

నూతనంగా ఏర్పడే మహాయుతి ప్రభుత్వంలో తన కుమారుడు శ్రీకాంత్ షిండేకు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలని ఏక్‌నాథ్ షిండే పట్టుపడుతున్నట్లు తెలుస్తోంది. శ్రీకాంత్ ప్రస్తుతం కల్యాణ్ లోక్‌సభ స్థానంనుంచి ఎంపీగా కొనసాగుతున్నాడు. దీంతోపాటు తనకు మహాయుతి కూటమి కన్వీనర్ పదవి ఇవ్వాలని ఏక్‌నాథ్ షిండే డిమాండు చేస్తున్నట్లు జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి.

### రెండు మూడు రోజుల్లో తుది నిర్ణయం: ఎన్సీపీ ఎంపీ

మహారాష్ట్ర కొత్త సీఎం ఎవరనే అంశంపై రెండు మూడు రోజుల్లో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా తుది నిర్ణయం తీసుకుంటారని ఎన్సీపీ నేత, రాయగఢ్ ఎంపీ సునీల్ తట్కరే అన్నారు. నవంబర్ 23న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెల్లడైనప్పటికీ ఇంకా సీఎం ఎవరనే విషయంలో కొనసాగుతోన్న సస్పెన్స్‌పై ఆయన మాట్లాడారు. "కొత్త సీఎంను నిర్ణయించడానికి రెండు, మూడు రోజులు పట్టొచ్చు. ఆ తర్వాతే ప్రభుత్వ ఏర్పాటు ప్రక్రియ మొదలవుతుంది. భాజపా, శివసేన, ఎన్సీపీలు 'మహాయుతి' సంకీర్ణ కూటమి సీఎం పదవికి ఎలాంటి ఫార్ములా నిర్ణయించుకోలేదు. ఓటమిని అంగీకరించేందుకు ఎంతో ధైర్యం, విశాల హృదయం అవసరం. ప్రజలు తిరస్కరించడాన్ని ప్రతిపక్షాలు జీర్ణించుకోలేక ఈవీఎంలను నిందిస్తున్నారు" అని విపక్షాలపై మండిపడ్డారు.

# మారని పార్లమెంట్ తీరు

## అదానీ వ్యవహారంతో ఉభయ సభలకు అంతరాయం



ఢిల్లీ: పార్లమెంట్ శీతాకాల సమావేశాలు బుధవారం తిరిగి ప్రారంభమయ్యాయి. భారత పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీపై అమెరికాలో అభియోగాలు నమోదైన వ్యవహారంపై చర్చ జరపాలని కాంగ్రెస్ వాయిదా తీర్మానం ఇచ్చింది. విపక్షాలు ఈ అంశాన్ని లేవనెత్తడంతో ఉభయ సభల కార్యకలాపాలకు అంతరాయం ఏర్పడింది. దాంతో లోక్‌సభ అలా ప్రారంభమై.. మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా పడింది. రాజ్యసభను కూడా ఛైర్మన్ జగదీప్ ధన్ఖడ్ 11.30 గంటల వరకు వాయిదా వేశారు. తర్వాత ఉభయ సభలు ప్రారంభమైనప్పటికీ.. పరిస్థితిలో ఎలాంటి మార్పు రాకపోవడంతో రేపటికి వాయిదా పడ్డాయి.

### సోషల్ మీడియాలో అసభ్య సందేశాలపై మాట్లాడిన కేంద్రమంత్రి

సోషల్ మీడియాలో అసభ్యకర సందేశాల కట్టడి కోసం ఉన్న చట్టాలను ఉద్దేశించి కేంద్ర సమాచార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మాట్లాడారు. "మన దేశ సంస్కృతికి, ఈ సామాజిక మాధ్యమ సంస్థలు చెందిన దేశాల సంస్కృతికి తేడా ఉంది. అందుకే ఈ సందేశాలకు సంబంధించిన అంశాన్ని స్టాండింగ్ కమిటీ పరిశీలించి, కఠిన చట్టాలు ఏర్పాటుకు సహకరించాలని కోరుతున్నా" అని అన్నారు.

### అదానీని అరెస్టు చేయాలి: రాహుల్

ఈ పార్లమెంట్ సమావేశాల్లో భాగంగా కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడారు. అదానీని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. చిన్నచిన్న ఆరోపణలపై ఎంతోమందిని అరెస్టు చేస్తున్నారని, వేల కోట్ల రూపాయల కుంభకోణం వ్యవహారంలో అదానీని జైలులో పెట్టాలన్నారు. మోదీ ప్రభుత్వం ఆయన్ను రక్షిస్తోందని విమర్శలు గుప్పించారు. దీనిపై భాజపా కౌంటర్ ఇచ్చింది. జార్జి సోరోస్ స్క్రిప్ట్ ఇక్కడ అమలు చేస్తున్నారని విమర్శలు తోసిపుచ్చింది. ప్రముఖ బిలియనీర్ జార్జ్ సోరోస్, రాక్ఫెల్లర్స్ బ్రదర్స్ వంటి దిగ్గజాలతో నడుస్తున్న ఆర్గనైజ్డ్ క్రైమ్ అండ్ కరప్షన్ రిపోర్టింగ్ ప్రాజెక్ట్ పరిశోధనాత్మక కథనాలు వెలువరిస్తుంటుంది. గతంలో అదానీ గ్రూప్‌పై ఓ సంచలన కథనం వెలువరించింది.

# సమస్య కళ్లలోకి చూడండి

## మహిళలకు ఐశ్వర్య పిలుపు



ఢిల్లీ: "మీ విలువల విషయంలో ఎన్నడూ రాజీ పడవద్దు. సమస్యల నుంచి చూపు తిప్పుకోవద్దు. నేరుగా దాని కళ్లలోకి చూడండి" అని మాజీ ప్రపంచ సుందరి, బాలీవుడ్ నటి ఐశ్వర్యారాయ్ బచ్చన్ (51) మహిళలను కోరారు. 'మహిళలపై హింస నిర్మూలన అంతర్జాతీయ దినం' సందర్భంగా తన ఇన్‌స్టాగ్రాం హ్యాండిల్‌లో ఆమె ఓ వీడియో పోస్టు చేశారు. "ఈ అంతర్జాతీయ దినం సందర్భంగా మహిళలపై వీధి వేధింపులకు వ్యతిరేకంగా నిలబడండి. మనకు ఆ సామర్థ్యం ఉంది. మహిళలు బాధ్యులు కాని ఈ వేధింపులను మీరు ఎలా ఎదుర్కొంటారు? చూపు తిప్పుకొని వెళ్లిపోతారా? లేదు.. అలా కాదు. సమస్య కళ్లలోకి నేరుగా చూడండి. మీపై మీకు ఎటువంటి అనుమానాలు వద్దు. మీ దుస్తులను, అలంకారాన్ని తప్పు పట్టకండి. ఓ మహిళగా తల ఎత్తుకొని నిలబడండి" అని వీడియోలో ఆమె మాట్లాడారు.

# మంచుకొండల్లో మహా ముప్పు



ఢిల్లీ: వాతావరణ మార్పులవల్ల భూఉష్ణోగ్రత పెరిగి హిమాలయాల్లోని హిమానీ నదాలను కరిగించేస్తోంది. అలావచ్చే నీరు మంచుకొండల్లోని హిమానీ నదాల జలాశయాల విస్తీర్ణాన్ని పెంచుతోంది. ఏదో ఒకనాడు ఆ జలాశయాలు కట్టతెంచుకుని దిగువనున్న జనావాసాలు, జీవజాతులు, ఆనకట్టలు, రోడ్లవంటి మౌలిక వసతులను ముంచెత్తి తీరని నష్టం కలిగించే ప్రమాదం తీవ్రమవుతోంది. లద్దాఖ్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్‌లోని 67 హిమనద జలాశయాల ఉపరితల వైశాల్యం 40 శాతం పెరిగిందనీ, అవి కట్టలు తెంచుకునే ప్రమాదం పొంచివుందని ఇటీవల ఒక వార్తాకథనం వెలువడింది. దాన్ని సుమోటోగా స్వీకరించిన జాతీయ హరిత ట్రిబ్యునల్ కేంద్ర ప్రభుత్వానికీ, ఇతర పక్షాలకూ నోటీసు జారీచేసింది. తమ సమాధానాన్ని తదుపరి విచారణ తేదీ అయిన మార్చి 10కి వారం రోజుల ముందు సమర్పించాలని ఆదేశించింది. గడచిన 13 ఏళ్లలో భూతాపంవల్ల హిమనదాలు 10.81 శాతం విస్తరించాయని వార్తాకథనం వెల్లడించింది. 2011–2024 మధ్య భారత్‌లోని హిమనదాల ఉపరితల వైశాల్యం 33.7 శాతం పెరిగింది. ఈ పరిణామం జీవ వైవిధ్య చట్టానికి, జల కాలుష్య నివారణ/ పర్యావరణ రక్షణ చట్టాలకు భంగకరమని వార్తా కథనం పేర్కొంది.

# 280కి.మీ వేగంతో హైస్పీడ్ రైళ్లు



ఢిల్లీ: దేశంలో త్వరలో హైస్పీడ్ రైళ్లు రాబోతున్నాయి. దీనికి సంబంధించిన పనులు ఇప్పటికే మొదలయ్యాయి. గంటకు 280 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించేలా వీటిని తీర్చిదిద్దుతున్నారు. బీఈఎంఎల్ కలిసి చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీలో ఈ రైళ్ల డిజైన్, తయారీ కొనసాగుతోందని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. భాజపా ఎంపీ సుధీర్‌గుప్తా అడిగిన ప్రశ్నకు ఈమేరకు ఆయన లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు.

వందేభారత్ రైళ్లు విజయవంతమైన నేపథ్యంలో మేకిన్ ఇండియా స్ఫూర్తితో హైస్పీడ్ రైళ్ల తయారీ చేపట్టినట్లు వైష్ణవ్ తెలిపారు. ఇందుకోసం ఒక్కో కారు (బోగీ) ట్యాక్సులు మినహాయించి రూ.28 కోట్లు ఖర్చవుతుందని చెప్పారు. ఇతర బోగీలతో పోలిస్తే ఈ ఖర్చు ఎక్కువని పేర్కొన్నారు. అయితే, హైస్పీడ్ రైళ్ల సెట్ల తయారీ సంక్లిష్టమని, సాంకేతిక అంశాలు ఇందులో ముడిపడి ఉంటాయని పేర్కొన్నారు.

సాధారణ రైళ్లతో పోలిస్తే వీటి ఏరోడైనమిక్ భిన్నంగా ఉంటాయని వైష్ణవ్ చెప్పారు. గాలి చొచ్చుకోవడానికి వీల్లేకుండా బాడీ ఉంటుందని పేర్కొన్నారు. మొత్తం అన్నీ చైర్ కార్లే ఉంటాయని చెప్పారు. అత్యాధునిక ఫీచర్లు ఉంటాయని పేర్కొన్నారు. ఆటోమేటిక్ డోర్స్, బోగీకి బోగీకి మధ్య అనుసంధానం, బయటి వాతావరణానికి అనుగుణంగా బోగీ లోపలి పరిస్థితులు, సీసీటీవీ, మొబైల్ ఛార్జింగ్ సదుపాయం, ఫైర్ సేఫ్టీ పరికరాలు ఉంటాయని పేర్కొన్నారు. డిజైన్ పూర్తయ్యాక ప్రాజెక్ట్ పూర్తికి అయ్యే వ్యయంపై ఓ అవగాహన వస్తుందని వైష్ణవ్ తెలిపారు.